News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :170 | ఖమ్మం | మంగళవారం, ఆగస్టు 5, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# అసెంబ్లీకి ఘోష్ నివేదిక


- సభలో చర్చించి అన్ని రాజకీయపక్షాల అభిప్రాయాలను స్వీకరిస్తాం
- అనంతరమే భవిష్యత్ కార్యాచరణ
- కమిషన్ సూచనలను ప్రభుత్వం తప్పకుండా పాటిస్తుంది
- ఇందులో ఎలాంటి శషభిషలు లేవు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- కాళేశ్వరం నివేదికకు మంత్రిమండలి ఆమోదం



"ఊరు, పేరు, అంచనాలు మార్చి.. అవినీతికి పాల్పడి.. అక్రమాలకు పునాదులు వేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఈ రోజు కూలిపోయింది. కమిషన్ స్పష్టంగా ఈ వివరాలన్నింటినీ పొందుపర్చింది. ఈ నివేదికను రాబోయే రోజుల్లో శాసనసభ, మండలిలోనూ ప్రవేశపెట్టి, అన్ని రాజకీయ పక్షాలకూ వారి అభిప్రాయాలను స్వేచ్ఛగా చెప్పే అవకాశం కల్పించనున్నాం. ఈ మేరకు మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నాం. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత.. భవిష్యత్ కార్యాచరణకు.. కమిషన్ సూచనలను అమలు చేయడానికి ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ఇందులో ఎలాంటి శషభిషలకు తావు లేదు" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. "రాజకీయ కక్షపూరిత చర్యలు చేపట్టినట్టో.. ఎవరి మీదనో వ్యక్తిగతంగా ద్వేషంతో నిర్ణయాలు తీసుకున్నట్టో.. చర్చలకు తావివ్వకుండా..

వివరాలు 2లో..


- నిద్రిస్తున్న నిఘా వ్యవస్థ
- ఖమ్మం పట్టణ కేంద్రంలో వరుస సైకిల్ దొంగతనాలు
- సి సి కెమెరాలో రికార్డ్ అయిన చెదన లో నిర్లక్ష్యం
- ఓ ఎస్సై కుమారుడి సైకిల్ తో పాటు ఓ విలేఖరి కుమారుడి సైకిల్ సైతం మాయం
- సీసీ పుటేజీ రికార్డ్ ఉన్న చెదనలో నిర్లక్ష్యం తో అనుమనలెన్నో





# పట్టా పగలే దొంగల హల్చల్





**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం**


ఖమ్మం పట్టణ కేంద్రంలో ఈ మధ్య వరుస దొంగతనాలు చోటుచేసుకుంటున్నాయి ఖమ్మం బ్యాంక్ కాలనీ లోని సృజన అపార్ట్మెంట్ లో గ్రౌండ్ ఫ్లోర్ లో పార్క్ చేసి ఉన్న సైకిల్ మిట్ట మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల 30 నిమిషాల వరకు మాటు వేసి అపార్ట్మెంట్ లోకి వెల్లిమరి సైకిల్ ఎత్తుకువెల్లిన ఘటన కలకలంరేపింది 10 నుంచి 14 సంవత్సరాల వయస్సు ఓ బాలుడు సైకిల్ ఎత్తుకెల్లినట్టు సి సి కెమెరా లో రికార్డ్ అయ్యింది అదే సి సి ఫుటేజి తీసుకొని 2 టౌన్ స్టేషన్ లో ఫిర్యాదు చేయటానికి వెళ్లిన విలేకరికి చేదు అనుభవం ఎదురైంది సైకిలే గా పోయింది ఇంకేం కాదుగా సైకిల్ పోయిన పోలీసులకు ఫిర్యాదు చేయాలా అని అపహేళనగా మాట్లాడిన కానిస్టేబుల్లు సి సి ఫుటేజీలు టైమింగ్ తో సహా అందించిన ఛేదించటంలో నిర్లక్ష్యం ఎందుకో అర్థంకాని పరిస్థితి.

**వారం రోజుల వ్యవధిలో రెండు సైకిల్లు మాయం**

వారం రోజుల వ్యవధిలో ఓ ఎస్సై కుమారుడి సైకిల్ ,ఓ విలేకరి కుమారుడి సైకిల్ మాయం అవడంతో దొంగల బీభత్సం ఎక్కువైనట్టు తెలుస్తుంది ఓన్లీ సైకిల్ మాత్రమే దొంగతనానికి గురైనాయ లేక ఇంకా వేరే వస్తువులమైన దొంగలించబడ్డాయ అనుమానాలు రేకెత్తుతున్నాయి అపార్ట్మెంట్ లో

సి సి కెమెరా లపైనే అధారపడాల్సిన పరిస్థితి నెలకొందా? నిఘా కెమెరాలు పనిచేస్తున్నాయా అనేది తెలియాల్సి ఉంది మరి ఈ వరుస సైకిల్ దొంగతనాలు చేదిస్తార? లేదా సైకిలే కదా అని నిర్లక్ష్యం చేస్తారా అనేది వేచి చూడాలి

## మార్గదర్శి ఫైనాన్షియర్స్‌పై క్రిమినల్ కేసు కొట్టివేత



మార్గదర్శి ఫైనాన్షియర్స్‌పై ఉన్న క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు సోమవారం తీర్పు వెలువరించింది. క్రిమినల్ కేసును కొట్టివేయాలంటూ మార్గదర్శి ఫైనాన్షియర్స్ దాఖలు చేసిన పిటిషన్‌లను హైకోర్టు అనుమతించింది. డిపాజిటర్లందరికీ సొమ్ము చెల్లించడంతో పాటు హిందూ అవిభాజ్య కుటుంబ(హెచ్‌యూఎఫ్) మాజీ కర్త మరణించారని,

వివరాలు 2లో..

## కేసీఆర్, హరీశ్ వద్ద ఎన్ని కోట్లు ఉంటాయో ఊహించవచ్చు

- కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీర్ల వద్దే కోట్లు దొరుకుతున్నాయన్న కోమటిరెడ్డి
- కాళేశ్వరం అవినీతిపై పూర్తి స్థాయిలో విచారణ జరుగుతోందని వెల్లడి
- కవిత ఎవరో తనకు తెలియదని వ్యాఖ్య

వివరాలు 2లో..





# వ్యక్తిగత నిర్ణయాలు... ఆర్థిక అవకతవకలు

- డిజైన్లు, నిర్మాణం, నాణ్యత లోపాలతో బ్యారేజీలకు నష్టం
- అన్ని విషయాల్లో అప్పటి సీఎం కేసీఆర్ జోక్యం
- మంత్రివర్గం ముందు పెట్టకుండానే మేడిగడ్డకు పరిపాలనా అనుమతి
- కాళేశ్వరంపై సమర్పించిన నివేదికలో జస్టిస్ ఘోష్ కమిషన్
- ప్రజంటేషన్‌లో మంత్రి ఉత్తమ్

'కాళేశ్వరం బ్యారేజీల ప్రణాళిక, నిర్మాణం, నిర్వహణలో అనేక అక్రమాలు, అవకతవకలు జరిగాయి. అప్పటి సీఎం కేసీఆర్ ముందుగానే ఓ నిర్ణయానికి వచ్చి మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మాణానికి పూనుకొన్నారు. బ్యారేజీల రూపకల్పన నుంచి పరిపాలనా అనుమతులు, నిర్మాణం వరకు అన్నీ ప్రభుత్వ నిర్ణయాలుగా కాకుండా వ్యక్తిగత నిర్ణయాలుగా జరిగాయి' అని జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికలో పేర్కొందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. 'మూడు బ్యారేజీల నిర్మాణానికి సంబంధించిన అన్ని విషయాల్లో అప్పటి సీఎం జోక్యం చేసుకోవడంతో పాటు సూచనలు ఇచ్చారని, ప్రభుత్వాధినేతగా కాకుండా అడ్మినిస్ట్రేటివ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారని తప్పుపట్టింది. బ్యారేజీల నిర్మాణంలో తీవ్రమైన ఆర్థిక అవకతవకలు జరిగాయని, ప్రజాధనం దుర్వినియోగమైందంది. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేనందున బ్యారేజీ నిర్మాణాన్ని మేడిగడ్డ వద్దకు

వివరాలు 2లో..

# నేను ప్రారంభించిన ఉద్యమానికి ఆయన అండగా నిలిచారు: కేసీఆర్

- శిబు సోరెన్ మృతి పట్ల కేసీఆర్ విచారం
- ప్రాంతీయ అస్తిత్వ రాజకీయాలకు తీరని లోటు అని వ్యాఖ్య
- 2022లో ఆయన ఆశీస్సులు తీసుకున్నానని వెల్లడి

జేఎంఎం అధినేత, ఝార?ండ్ మాజీ సీఎం శిబూ సోరెన్ మృతి పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారం వ్యక్తం చేశారు. ఆయన మరణం తెలంగాణ, ఝార?ండ్ వంటి దేశ ప్రాంతీయ అస్తిత్వ రాజకీయాలకు, ఫెడరల్ స్ఫూర్తికి, ఆదివాసీ సమాజానికి తీరని లోటు అని ఆయన అన్నారు. శిబూ సోరెన్ చేపట్టిన ఝార?ండ్ స్వరాష్ట్ర ఏర్పాటు ఉద్యమం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి స్ఫూర్తి అని చెప్పారు. 2001లో టీఆర్ఎస్ పార్టీ స్థాపన సమయంలో

వివరాలు 2లో..



## సెప్టెంబర్ 1 నుంచి కొత్త బార్ పాలసీ




- ఆదాయం కాదు, ఆరోగ్యమే ముఖ్యం: ఏపీ కొత్త బార్ పాలసీపై సీఎం చంద్రబాబు
- ఆదాయం కన్నా ప్రజల ఆరోగ్యానికే ప్రాధాన్యం
- పేదల కుటుంబాలు నష్టపోకుండా చూడాలన్న సీఎం
- గీత కార్మికులకు బార్లలో 10 శాతం రిజర్వేషన్
- లాటరీ పద్ధతి ద్వారా బార్ లైసెన్సుల కేటాయింపు
- సెప్టెంబర్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా నాటుసారా నిర్మూలన లక్ష్యం

వివరాలు 2లో..

# కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతం

- చిత్తూరు జిల్లాలో తొలి ఆపరేషన్ కుంకీ విజయవంతం
- పంటలను నాశనం చేస్తున్న ఏనుగులను తరిమికొట్టిన కుంకీలు
- సరిహద్దు రైతులకు ఇది పెద్ద భరోసా అన్న పవన్ కల్యాణ్
- ఆపరేషన్ విజయవంతం చేసిన అటవీ సిబ్బందికి అభినందనలు
- కుంకీలను ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి కృతజ్ఞతలు
- తదుపరి ఆపరేషన్ పుంగనూరులో చేపట్టేందుకు ఏర్పాట్లు



ఆంధ్రప్రదేశ్‌లో ఏళ్ల తరబడి రైతులను వేధిస్తున్న ఏనుగుల సమస్యకు పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్రంలో తొలిసారిగా చేపట్టిన 'ఆపరేషన్ కుంకీ' విజయవంతమైందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. చిత్తూరు జిల్లా, బంగారు పాళ్యం మండలం

వివరాలు 2లో..



# అనిల్‌కుమార్ యాదవ్‌కు 36 ప్రశ్నలు

### విచారణలో అడిగిన డీఎస్పీ

**మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై జరిగిన దాడిని ప్రశ్నించినందుకే నాపై కేసు పెట్టారని మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ ఆరోపించారు.
కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై

వివరాలు 2లో..

# బస్సుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలి

- అంతర్‌రాష్ట్ర సర్వీసుల్లో ఉచిత ప్రయాణంపై మంత్రిమండలిదే తుది నిర్ణయం
- మహిళల ఉచిత ప్రయాణంపై మంత్రివర్గ ఉప సంఘం నివేదిక



ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయనున్నందున.. రద్దీ పెరుగుతుందని, మహిళల భద్రత దృష్ట్యా అన్ని

వివరాలు 2లో..

# అసెంబ్లీకి ఘోష్ నివేదిక

- **మొదటి పేజీ తరువాయి**

ప్రభుత్వం పారదర్శకంగా పనిచేయాలనుకుంటోంది. కాబట్టే ఈ రోజు కమిషన్ నివేదికలోని అన్ని వివరాలను మీ ముందు పెట్టాం" అని సీఎం వెల్లడించారు. సచివాలయంలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమైంది. ఇందులో 665 పేజీల జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రవేశపెట్టారు. దీనిపై ముగ్గురు అధికారుల కమిటీ రూపొందించిన సంక్షిప్త నివేదికను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంత్రివర్గ సహచరులకు వివరించారు. అనంతరం జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికను మంత్రిమండలి ఆమోదించింది. తర్వాత నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వివేక్, దామోదర్ రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నంప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వాకిటి శ్రీహరి, సీతక్క, కొండా సురేఖ, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. సచివాలయంలో మీడియాతో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వివేక్, దామోదర్ రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, (వెనుక వరుసలో) అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి, చిన్నారెడ్డి, సీతక్క, కొండా సురేఖ

**మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం**

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "2007–08లో ఉమ్మడి ఏపీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించిన ప్రాణహిత– చేవెళ్ల ప్రాజెక్టును తెలంగాణ రాష్ట్రం వచ్చిన సంవత్సరంన్నర తర్వాత మార్చారు. ప్రాజెక్టు రీడిజైనింగ్ పేరిట తుమ్మిడిహెట్టి దగ్గరి నుంచి చేవెళ్ల వరకూ తీసుకురావాలన్న ప్రణాళికలను ఆనాటి సీఎం కేసీఆర్ మార్చి.. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాంతాల్లో ప్రాజెక్టులు నిర్మించారు. 2015–16లో మొదలుపెట్టి 2018–19లోపు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొచ్చామని కేసీఆర్ చెప్పారు. నిర్మించిన కొద్ది కాలానికే 2023 అక్టోబరులో మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడం..అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు పగుళ్లు రావడంతో.. ప్రాజెక్టులు ప్రమాదంలో పడ్డాయని సాంకేతిక నిపుణులు, ఎన్డీఎస్ఏ సహా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు గుర్తించాయి. వాటిపై విచారణ చేపట్టాయి.ప్రణాళిక, నిర్మాణ, నిర్వహణ లోపాలున్నాయని, పూర్తిస్థాయిలో విచారణ జరగాలని.. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికల్లో సూచించాయి.

ఆ సందర్భంలో పీసీసీ అధ్యక్షుడుగా ఉన్న నేను, మా నాయకుడు రాహుల్‌గాంధీ మేడిగడ్డను సందర్శించాం. ఇందులో అవినీతి, అశ్రితపక్షపాతం, నిర్లక్ష్య వైఖరి, ఎన్నో లోపాలతో కూడుకున్న నిర్ణయాలున్నాయని, అందువల్లే రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం పూర్తిగా కూలిపోయిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. న్యాయ విచారణకు ఆదేశిస్తామని ఆనాడు మాట ఇచ్చాం. ఆ మాట ప్రకారం.. 14.03.2024న జస్టిస్ పీసీ ఘోష్ ఛైర్మన్‌గా జ్యుడిషియల్ కమిషన్‌ను విచారణకు నియమించాం. దాదాపు 16 నెలలు ఘోష్ కమిషన్.. నాటి ముఖ్యమంత్రి, అప్పటి సాగునీటి, ఆర్థిక మంత్రులు.. ఐఏఎస్, ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థలు, ప్రజాసంఘాలు, పాత్రికేయులు, ముందుకొచ్చిన ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించింది. కేసీఆర్, హరీశ్‌రావు, ఈటలను ప్రశ్నించి... వారి వివరణను విశ్లేషించింది. గత నెల 31వ తేదీన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. దాన్ని సంక్షిప్తంగా విశ్లేషించడానికి ప్రభుత్వం నియమించిన ముగ్గురు అధికారుల కమిటీ ఇచ్చిన నివేదికను మంత్రివర్గ సమావేశంలో వివరించాం. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను మంత్రివర్గంలో ప్రవేశపెట్టి ఆమోదించాం" అని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. "భారత రాష్ట్ర సమితి ఈ నివేదికను తప్పుపట్టడం సహజమే. తమకు అనుకూలంగా ఉంటే ఒక రకంగా.. తమ తప్పులను ప్రశ్నిస్తే మరో రకంగా మాట్లాడడం వారికున్న అలవాటే. ఇది ఒక స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్. ప్రభుత్వ నివేదిక కాదు. దీనిపై ఇక ఎవరు ఏ రకంగా మాట్లాడతారు.. ఏ రకంగా విశ్లేషిస్తారు.. అనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నా" అని ఒక ప్రశ్నకు సమాధానంగా సీఎం చెప్పారు. "భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత కూడా ఘోష్ కమిషన్‌కు తన అభిప్రాయాలు చెప్పాల్సింది. ఇప్పుడు నివేదిక ఇచ్చిన తర్వాత ఆమె ఎవరిని ప్రశ్నిస్తున్నారు?" అని మరో ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు.

# వ్యక్తిగత నిర్ణయాలు... ఆర్థిక అవకతవకలు

- **మొదటి పేజీ తరువాయి**

మార్చామనడం నిజాయతీ కలిగిన సమాధానంగా కనిపించడం లేదంటూ... 2015 మార్చి 13న అప్పటి కేంద్ర జలవనరులశాఖ మంత్రి ఉమాభారతి రాసిన లేఖలో 2014 అక్టోబరు 24న ప్రాణహిత–చేవెళ్లకు నీటి లభ్యత అనుమతి వచ్చినట్లు పేర్కొన్న అంశాన్ని జస్టిస్ ఘోష్ ఉదహరించారు' అని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంత్రివర్గ సమావేశ అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో కమిషన్ నివేదికలోని ముఖ్యాంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ రూపంలో వివరించారు. మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించి నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికను అప్పటి సీఎం కేసీఆర్‌తోపాటు అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టారు. విశ్రాంత ఇంజినీర్లతో ఏర్పాటు చేసిన కమిటీ.... తుమ్మిడిహెట్టి, మేడిగడ్డలపై అధ్యయనం చేసి మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మాణం సరికాదని, ఆర్థికంగా కూడా సరైంది కాదని పేర్కొంది. ఈ కమిటీ నివేదికను ప్రభుత్వం పట్టించుకోలేదు. తాము గోదావరి, ప్రాణహితపై బ్యారేజీల గురించి 2015 ఏప్రిల్ 4న నీటిపారుదలశాఖ మంత్రి, ముఖ్య కార్యదర్శి, ఇంజినీర్ ఇన్ చీఫ్‌లకు నివేదిక సమర్పించామని 2024 జూన్ 25న కమిషన్‌కు ఇచ్చిన నోట్‌లో నిపుణుల కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ విషయాన్ని హరీశ్‌రావు కూడా నిరాకరించలేదని కమిషన్ పేర్కొంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద బ్యారేజీల నిర్మాణ ప్రతిపాదన, నిర్ణయం అప్పటి సీఎం, సాగునీటి ప్రాజెక్టుల మంత్రిదే.

మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మించాలన్న అప్పటి ముఖ్యమంత్రి, మంత్రి ఉద్దేశానికి తగ్గట్లుగా అధికారులు ఎస్.కె.జోషి, మురళీధర్, హరిరాంలు ఈ నివేదికను తొక్కిపెట్టారు.

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి వాప్కోస్‌కు డీపీఆర్ తయారీకి కన్సల్టెన్సీ ఇవ్వడం, దీనికి కొనసాగింపుగా పరిపాలనా అనుమతి ఇవ్వడం అంతా అప్పటి సీఎం, నీటిపారుదలశాఖ మంత్రుల వ్యక్తిగత నిర్ణయమే.

రిజర్వాయర్లు/డ్యాంలలో నిల్వ చేసినట్లుగా ఏడాది మొత్తం నీటిని నిల్వ చేయడం బ్యారేజీలు దెబ్బతినడానికి కారణమైంది.

మేడిగడ్డ బ్యారేజీకి 2016 మార్చి 1న రూ.2,591 కోట్లతో ఇచ్చిన పరిపాలనా అనుమతిని మంత్రివర్గం ముందు పెట్టకుండా అప్పటి సీఎం, నాటి మంత్రి సర్క్యులేషన్ ఆర్డర్‌తోనే ఇచ్చారు. ఇంత అత్యవసరంగా చేయాల్సి రావడానికి కమిషన్‌కు కారణమేమీ కనపడలేదు. దీన్ని తర్వాత క్యాబినెట్ కూడా ర్యాటిఫై చేయలేదు. దీనికి క్యాబినెట్ ఆమోదం పొందకపోవడం లేదా ర్యాటిఫై చేయకపోవడం ప్రభుత్వ బిజినెస్ రూల్స్‌కు విరుద్ధం.బిజినెస్ రూల్స్ ఉల్లంఘనకు అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి, సీఎంలను బాధ్యులుగా చేయాల్సి ఉంది. దీనిపై అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి కమిషన్ ఎదుట ఇచ్చిన సాక్ష్యం వాస్తవం కాదు.

వాప్కోస్ 2016 మార్చి 27న సమగ్ర ప్రాజెక్టు నివేదిక అందజేయగా, అంతకుముందే మార్చి 1న ప్రభుత్వం పరిపాలనా అనుమతి ఇచ్చింది. వాప్కోస్ డీపీఆర్ అందజేయకముందే 2016 ఫిబ్రవరి 11న అప్పటి సీఎం... ప్రధానికి రాసిన లేఖలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ.71,436 కోట్లుగా పేర్కొన్నారు.

ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణ పనులను టర్న్‌కీ పద్ధతిలో ఇవ్వాలని కేంద్ర జలసంఘం సూచించినా, దీనికి భిన్నంగా లంప్సమ్ కాంట్రాక్టు పద్ధతిలో ఇచ్చారు. పెరిగిన బ్యారేజీల నిర్మాణ వ్యయం కూడా ఏమాత్రం సమర్థనీయంగా లేదు.

సీఎం ఆదేశాలతో బ్యారేజీల్లో డ్యాంల మాదిరిగా నిరంతరం నీటిని నిల్వ చేయడంతో భారీ నష్టం వాటిల్లింది. నిర్మాణ సంస్థలతో ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ ఒప్పందం జరగలేదు. ఇందులో ఎల్‌అండ్‌టీ, ఆఫ్కాన్స్, నవయుగ సంస్థల బాధ్యత కూడా ఉంది. పనులు పూర్తి కాకున్నా అయినట్లు తప్పుడు సర్టిఫికెట్ల జారీ, బ్యాంకు గ్యారంటీలు విడుదల చేయడం అక్రమం. ఓఅండ్ఎం విభాగం, రాష్ట్ర డ్యాం సేఫ్టీ ఆర్గనైజేషన్ విఫలమైంది.

# రాజధానిలో కుండపోత వర్షం

- **మొదటి పేజీ తరువాయి**

కాలువల్లా మారాయి. సచివాలయం ముందు భారీగా వరద చేరింది. నగర ప్రయాణికులు మెట్రో బాట పట్టడంతో స్టేషన్లు కిటకిటలాడాయి. మరోవైపు వరంగల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, యాదాద్రి భువనగిరి జిల్లాలో అక్కడక్కడా భారీ వర్షాలు పడ్డాయి.

**చెరువుకు గండి.. పొలాల్లోకి నీరు**

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలో రామసముద్రం కుంటకు గండి పడి వృథాగా పోతున్న నీరు

మహబూబాబాద్ జిల్లాలో పలుచోట్ల ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. దంతాలపల్లి మండలంలో 10.7 సెం.మీ. వర్షపాతం నమోదైంది. దీంతో పాలేరు వాగుకు వరద పోటెత్తింది. చెక్‌డ్యాంలు పూర్తిగా నిండి దిగువకు జలాలు పరవళ్లు తొక్కాయి. గున్నేపల్లి శివారులోని రామసముద్రం కుంట చెరువు కట్టకు గండిపడింది. దీంతో పంట పొలాలు దెబ్బతిని నష్టం వాటిల్లిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు.

**నేడు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మంగళవారం తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఓ ప్రకటనలో తెలిపింది. కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. బుధవారం పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది.

**అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశం**

హైదరాబాద్‌తోపాటు పలు జిల్లాల్లో వర్షాల నేపథ్యంలో కలెక్టర్లు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో సోమవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో సీఎం ప్రత్యేకంగా మాట్లాడారు. "ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలి. లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలి. వరదనీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలి. రానున్న రెండు, మూడు రోజులు వర్షాలు కురుస్తాయనే సమాచారం ఉంది. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి. అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలి. కలెక్టర్లతో ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షించాలి. విపత్తు సహాయ బృందాలు అందుబాటులో ఉండి తక్షణమే స్పందించాలి' అని సీఎం దిశానిర్దేశం చేశారు.

# సెప్టెంబర్ 1 నుంచి కొత్త బార్ పాలసీ

మద్యం పాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని... కానీ మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదని.. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉన్న మద్యం ద్వారా మద్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని చాలా వరకు కాపాడవచ్చు అని సీఎం అన్నారు. మద్యం పాలసీ అంటే ఆదాయం మాత్రమే అని భావించొద్దని...ప్రజల ఆరోగ్యాలు ప్రధానమైన అంశమనే విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు నష్టపోయాయన్న విషయాన్ని సీఎం గుర్తుచేశారు. పేదల ఇల్లు, ఒళ్లు గుల్ల కాకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు.సోమవారం నాడు సీఎం చంద్రబాబు సచివాలయంలో ఆబ్కారీ శాఖపై సమీక్ష చేపట్టారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రస్తుతం ఉన్న బార్ పాలసీ గడువు తీరడంతో.... సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ రావాల్సి ఉంది. అధికారులు సీఎంకు కొత్త పాలసీపై ప్రతిపాదనలు వివరించారు. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక, ప్రతిపాదనల ఆధారంగా కొత్త పాలసీకి రూపకల్పన చేసినట్లు సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 840 బార్లు ఉన్నాయి. కొత్త పాలసీలో లాటరీ పద్దతి ద్వారా బార్లకు అనుమతులు ఇస్తారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ.55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ.75 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఏడాదికి పెట్టాలనే ప్రతిపాదన మంత్రివర్గ ఉప సంఘం నుంచి వచ్చింది. కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజ్, లైసెన్స్ ఫీజు ద్వారా రూ.700 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి బార్ కు కనీసం 4 అప్లికేషన్లు రావాలనే నిబంధనను పెట్టనున్నారు. బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10 శాతం బార్లు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10 శాతం వారికి ఇచ్చారో... అదే విధంగా బార్లలో కూడా ఆ వర్గాలకు బార్లు కేటాయించనున్నారు.పొరుగు రాష్ట్రాల పరిధిలో సరిహద్దుల్లో లిక్కర్ సేల్స్ పెరగడానికి గల కారణాలు కూడా అధికారులు సీఎంకు వివరించారు. ఏపీలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం దొరకడంతో మన రాష్ట్రానికి చెందిన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో మన దగ్గర సరిహద్దు ప్రాంతాల్లోని లిక్కర్ షాపుల్లో సేల్స్ పెరగగా.... పొరుగు రాష్ట్రాల్లో సేల్స్ తగ్గాయని అధికారులు తెలిపారు. గతంలో మన రాష్ట్రంలో నాణ్యమైన మద్యం లేకపోవడం, అధిక ధరలు, మంచి బ్రాండ్లు దొరక్క పోవడం వల్ల ఇక్కడి వాళ్లు పొరుగు రాష్ట్రాలకు వెళ్లి మద్యం తాగేవాళ్లని గుర్తు చేశారు. మరోవైపు దీన్ని సొమ్ము చేసుకోవడానికి అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చే వాళ్లని... ఇప్పుడు ఆ సమస్య లేకుండా పోయిందని అధికారులు చెప్పారు. అయితే ఇప్పుడు 12 జిల్లాల్లో పూర్తి స్థాయిలో ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటించామని... ఈ నెలలో మరో 8 జిల్లాలను ఇల్లిసిట్లీ డిస్టిల్డ్ లిక్కర్ ( ఐడి లిక్కర్) ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని చెప్పారు. సెప్టెంబర్ నాటికి మిగిలిన 6 జిల్లాలను కూడా ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని అధికారులు సీఎంకు తెలిపారు.

## కేసీఆర్, హరీశ్ వద్ద ఎన్ని కోట్లు ఉంటాయో ఊహించవచ్చు

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, ఫోన్ ట్యాపింగ్ లో ఉన్న ఎవరైనా జైలుకు వెళ్లక తప్పదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీర్ల వద్దే కోట్లు దొరుకుతున్నాయంటే... ఆ సమయంలో అధికారంలో ఉన్న కేసీఆర్, హరీశ్ రావు వద్ద ఎన్ని కోట్లు ఉంటాయో ఊహించవచ్చని అన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరుగుతోందని... కేబినెట్ సమావేశం తర్వాత అన్ని విషయాలను వెల్లడిస్తారని చెప్పారు. సీఎం రేవంత్ గురించి మాట్లాడుతూ... రేవంత్ జూనియర్ అయినప్పటికీ సీనియర్లను గౌరవిస్తున్నారని కోమటిరెడ్డి కితాబునిచ్చారు. పార్టీలో అందరూ ఒక టీమ్ లా పనిచేస్తున్నామని చెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ ను కట్టనివ్వబోమని, శ్రీశైలం ప్రాజెక్ట్ ను కాపాడతామని తెలిపారు. నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సాగునీటి ప్రాజెక్టులపై తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యవహారం గురించి ప్రశ్నించగా... ఆమె ఎవరో తనకు తెలియదని అన్నారు.

## నేను ప్రారంభించిన ఉద్యమానికి ఆయన అండగా నిలిచారు: కేసీఆర్

- **మొదటి పేజీ తరువాయి**

హైదరాబాద్ లో జరిగిన తొలి సభకు మొదటి అతిథిగా ఆయనను ఆహ్వానించుకున్నామని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేంద్రంలో ఉన్న యూపీఏ ప్రభుత్వంలో జేఎంఎం భాగస్వామిగా ఉందని... రాష్ట్ర ఏర్పాటు కోసం కేంద్రంపై ఒత్తిడి తేవడంలో కీలక పాత్ర పోషించిందని చెప్పారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం 2022లో ఝార?ండ్ లో శిబు సోరెన్ ను కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నానని కేసీఆర్ తెలిపారు. శిబు సోరెన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుమారుడు, ఝార?ండ్ సీఎం హేమంత్ సోరెన్, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## మార్గదర్శి ఫైనాన్షియర్స్‌పై క్రిమినల్ కేసు కొట్టివేత

- **మొదటి పేజీ తరువాయి**

హెచ్‌యూఎఫ్‌లో మిగిలిన సభ్యులను నిందితులుగా చేర్చడానికి వీల్లేదంటూ 2025 జనవరిలో మార్గదర్శి ఫైనాన్షియర్స్ మధ్యంతర దరఖాస్తు దాఖలు చేసింది. ఆర్‌బీఐ నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రజల నుంచి డిపాజిట్‌లను సేకరించిందన్న ఫిర్యాదు ఆధారంగా ఉమ్మడి ఏపీ ప్రభుత్వం 2008లో కేసు నమోదు చేసింది. మార్గదర్శి ఫైనాన్షియర్స్‌కు వ్యతిరేకంగా నమోదైన క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను కొట్టివేస్తూ 2018లో హైకోర్టు తీర్పు వెలువరించింది.దీనిపై ఫిర్యాదుదారు సుప్రీంకోర్టును ఆశ్రయించగా పిటిషన్‌లను తిరిగి 2024 ఏప్రిల్‌లో హైకోర్టుకే పంపుతూ వాస్తవ పెట్టుబడిదారులు, డిపాజిటర్ల నుంచి అభ్యంతరాలను ఆహ్వానించి మార్గదర్శి ఫైనాన్షియర్స్‌పై క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను కొనసాగించాల్సిన అవసరం ఉందా? లేక నిరర్థకమా? అన్నది తేల్చాలని ఆదేశించింది. ఈ పిటిషన్‌లపై హైకోర్టు విచారణ చేపట్టింది. హైకోర్టు ఆదేశాల మేరకు పెట్టుబడిదారులు, డిపాజిటర్ల నుంచి క్లెయింలను ఆహ్వానిస్తూ 2024 సెప్టెంబరు 26న హైకోర్టు రిజిస్ట్రీ పత్రికల్లో పబ్లిక్ నోటీసు జారీ చేసింది. పత్రికల్లో ప్రకటన ఇవ్వగా, డిపాజిట్లన్నీ గతంలోనే చెల్లించినందున ఒక్క డిపాజిటరు కూడా ముందుకు రాకపోవడంతోపాటు, హెచ్‌యూఎఫ్ మాజీ కర్త మరణించడంతో కేసు కొనసాగించాల్సిన అవసరం లేదని హైకోర్టు తీర్పు వెలువరిస్తూ మార్గదర్శి ఫైనాన్షియర్స్‌పై ఉన్న క్రిమినల్ కేసు రద్దవుతుందని పేర్కొంది.

## బస్సుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలి

- **మొదటి పేజీ తరువాయి**

బస్సుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మంత్రివర్గ ఉప సంఘం సూచించింది. ఈ పథకంపై రవాణా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, హోం మంత్రి అనిత, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సంధ్యారాణిలతో కూడిన మంత్రివర్గ ఉపసంఘం సోమవారం రాష్ట్ర సచివాలయంలో భేటీ అయి చర్చించింది. రవాణాశాఖ కార్యదర్శి కాంతిలాల్ దండే, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఉప సంఘం గతంలో కర్ణాటక రాష్ట్రంలో పథకం అమలుతీరుని పరిశీలించింది. అక్కడ గమనించిన అంశాలు, ఇక్కడ పథకం ఎలా అమలు చేయవచ్చనేది సూచిస్తూ నివేదిక రూపొందించింది. రవాణా శాఖ కార్యదర్శి కాంతిలాల్ దండేకు సోమవారం ఈ నివేదికను మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు అందజేశారు. ఈ నివేదికను బుధవారం జరిగే మంత్రిమండలి సమావేశం ముందు ఉంచనున్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌లు, విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో తిరిగే సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో.. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా మహిళలు ప్రయాణించేలా ఈ పథకం అమలు చేయాలని మంత్రివర్గ ఉప సంఘం సిఫార్సు చేసింది. అయితే అంతర్‌రాష్ట్ర సర్వీసులుగా (తిరుపతి–చెన్నై, అనంతపురం–బెంగళూరు వంటివి) తిరిగే ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ పథకం వర్తింపజేయాలా? వద్దా? అనే నిర్ణయాన్ని మంత్రిమండలికి విడిచిపెట్టారు. తిరుపతి–తిరుమల మధ్య తిరిగే సప్తగిరి ఘాట్ సర్వీసుల్లో ఈ పథకం వర్తించదు.

## అనిల్‌కుమార్ యాదవ్‌కు 36 ప్రశ్నలు

- **మొదటి పేజీ తరువాయి**

అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నమోదైన కేసులో సోమవారం నెల్లూరు గ్రామీణ డీఎస్పీ కార్యాలయంలో విచారణ జరిగింది. ఉదయం పది గంటలకు హాజరైన అనిల్‌కుమార్ యాదవ్‌ను నెల్లూరు గ్రామీణ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి విచారించారు. కేసుకు సంబంధించి 36 ప్రశ్నలు అడిగినట్లు సమాచారం. అనంతరం అనిల్‌కుమార్ యాదవ్ విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలు చేస్తే నవ్వినందుకు తన పేరు చేర్చారని, వేదిక మీద కూర్చొని నవ్వడం కూడా తప్పేనా? అని ప్రశ్నించారు.

## కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతం

- **మొదటి పేజీ తరువాయి**

మొగిలి ప్రాంతంలో పంటలను ధ్వంసం చేస్తున్న అడవి ఏనుగుల గుంపును.. శిక్షణ పొందిన కుంకీ ఏనుగులు విజయవంతంగా అడవిలోకి తరిమికొట్టాయని వెల్లడించారు. ఈ ఆపరేషన్ సఫలం కావడంతో సరిహద్దు ప్రాంతాల రైతులకు భరోసా లభించినట్లయిందని పేర్కొన్నారు. "గత 15 రోజులుగా మొగిలి ప్రాంతంలోని మామిడి తోటలపై అడవి ఏనుగుల గుంపు దాడులు చేస్తూ తీవ్ర నష్టం కలిగిస్తోంది. ఈ సమాచారంతో అప్రమత్తమైన అటవీ శాఖ అధికారులు 'ఆపరేషన్ కుంకీ'కి శ్రీకారం చుట్టారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు ఈ ఆపరేషన్‌ను కొనసాగించారు. ఇందులో భాగంగా కర్ణాటక నుంచి ప్రత్యేకంగా తెప్పించిన కృష్ణ, జయంత్, వినాయక అనే మూడు కుంకీ ఏనుగులను రంగంలోకి దించారు. ఈ కుంకీలు అడవి ఏనుగుల గుంపును ధైర్యంగా ఎదుర్కొని, తిరిగి అటవీ ప్రాంతంలోకి వెళ్లేలా దారి మళ్లించాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా 'కృష్ణ' అనే కుంకీ చాలా చురుగ్గా వ్యవహరించి ఆపరేషన్ విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిందని వారు పేర్కొన్నారు.మొగిలి ప్రాంతంలో 15 రోజులుగా ఏనుగుల సంచారం ఉన్న సమాచారంతో అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తీసుకువచ్చిన అనంతరం రెండు నెలల శిక్షణ తర్వాత మొదటి ఆపరేషన్ విజయవంతంగా చేపట్టడం ఆనందాన్నిచ్చింది. ఏనుగుల సంచారంతో ఇబ్బందులు పడుతున్న సరిహద్దు ప్రాంతాల రైతులు, ప్రజలకు ఈ ఆపరేషన్ భరోసా ఇస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏనుగుల గుంపు నుంచి పంటలను, ప్రజల ప్రాణాలు కాపాడే దిశగా ప్రణాళికాబద్ధంగా పని చేస్తుంది అనడానికి కుంకీలతో చేపట్టిన ఆపరేషన్ తొలి అడుగు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న అటవీ అధికారులకు, మావటిలు, కావడిలకు అభినందనలు తెలియజేస్తున్నాను. అలాగే అడిగిన వెంటనే కుంకీ ఏనుగులు రాష్ట్రానికి ఇచ్చి సహకరించిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గారికి, ఆ రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే గారికి మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తదుపరి ఆపరేషన్ పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు" అని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

# ఆగస్టు 7న వికలాంగుల చేయూత పెన్షన్ దారుల జిల్లా మహాసభ విజయవంతం చేయండి

- పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయండి వై కే విశ్వనాథ్ మాదిగ
- మహాజన సోషలిస్ట్ పార్టీ
- ఎం ఎస్ పి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు
- ఉమ్మడి వరంగల్, హనుమకొండ, జనగామ, జిల్లాల ఇంచార్జ్
- కందుకూరి సోమన్న మాదిగహనుమకొండ జిల్లా ఇంచార్జ్



**సీకే న్యూస్ ఆగస్టు 4 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
ఈనెల 7న హసన్పర్తి మండలం చింతగట్టులో గల ఎం టి ఆర్ గార్డెన్లో లో వికలాంగుల, చేయూత, పెన్షన్ దారుల పెన్షన్లను పెంచాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతారని వై కే మాదిగ ఎం ఎస్ పి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వరంగల్ హనుమ కొండ జనగామ జిల్లాల ఇన్చార్జి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి హనుమకొండ జిల్లా ఇంచార్జ్ కందుకూరి సోమన్న మాదిగ లు తెలిపారు . స్థానిక ధర్మసాగర్ మండల కేంద్రంలో ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఆర్పిఎస్ మండల ఇన్చార్జి గంగారపు శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలలో ఒకటైన వికలాంగుల , వృద్ధుల , వితంతువుల , ఒంటరి మహిళల , చేనేత , బీడీ , గీత కార్మికుల పెన్షన్లు పెంచుతామని రేవంత్ రెడ్డి మాట ఇవ్వడం జరిగిందని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ పెన్షన్లు తీసుకునే వారికి వికలాంగులు అయితే 4000 పెన్షన్ ఉంటే 6000 చేస్తానని వృద్ధులు , వితంతువులు , ఒంటరి మహిళలు , చేనేత , బీడీ , గీత కార్మికులకు 2000 ఉన్న పింఛన్లు 4000 చేస్తామని నన్ను నమ్మి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని వస్తే మేము అధికారంలోకి వచ్చిన నెల నుండి పెన్షన్లు పెంచి ఇస్తామని నమ్మించి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా కూడా ఇప్పటికీ ఒక్క రూపాయి పెన్షన్ పెంచకపోగా నాలుగు నెలల పెన్షన్ ఎగ్గొట్టాడని మరియు పెన్షన్ దారులను నమ్మించి మోసం చేశాడని అన్నారు. పెన్షన్లు పెంచి ఇచ్చే వరకు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పెన్షన్ దారులందరినీ ఐక్యం చేసి పోరాటం చేస్తామని దానిలో భాగంగానే ఈనెల 13న చలో హైదరాబాద్ లక్షలాది మందితో వికలాంగుల చేయూత పెన్షన్ దారుల మహా గర్జన ఉంటుందని. దాన్ని విజయవంతం చేయడంలో భాగంగా ఈ నెల 7న హసన్పర్తి మండలంలోని చింతగట్టులో గల ఎం టి ఆర్ గార్డెన్లో వికలాంగుల చేయూత పెన్షన్ దారుల జిల్లా మహాసభను నిర్వహిస్తున్నామని ఆ సభకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేసి పెన్షన్ దారులతో మాట్లాడతారని కావున హనుమకొండ జిల్లాలోని 14 మండలాల పరిధిలోని ప్రతి గ్రామం నుండి వందలాదిగా వికలాంగులు , వృద్ధులు , వితంతువులు , ఒంటరి మహిళలు , చేనేత , బీడీ , గీత కార్మికులు పెన్షన్ దారులు , మరియు కండరాల క్షీణతతో పూర్తిగా మంచానికి పరిమితమైన వికలాంగులు అందరూ హసన్పర్తి చింతగట్టు ఎం టీ ఆర్ గార్డెన్లో వేలాది మందితో జరుగు జిల్లా మహాసభకు ప్రతి గ్రామం నుండి విచ్చేసి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ, పుట్ట ప్రశాంత్ మాదిగ, సింగారపు పవన్ మాదిగ, చిలుక రాజు మాదిగ,కొట్టే శంకర్ మాదిగ, బొడ్డు ప్రణయ్ మాదిగ, నక్క పవన్ చిలుక మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), ఆగస్టు 04,**
సోమవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా సోమవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు.

ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్ మరియు ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన రాష్ట్రాల నికర రుణ పరిమితి వివరాలేంటి..?

- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



**సికే న్యూస్ ప్రతినిధి,ఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన రాష్ట్రాల నికర రుణ పరిమితి, గత ఐదేళ్లలో వాస్తవ రుణాల వివరాలేంటి..? అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా.. సోమవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. ఆఫ్- బడ్జెట్ రుణాలను సర్దుబాటు చేసేందుకు ప్రత్యేక యంత్రాంగ ఏర్పాటు వివరాలను కోరారు. దీనికి కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానమిచ్చారు. ఆర్థిక సంఘం సిఫార్సుల ఆధారంగా.. అన్ని రాష్ట్రాల వార్షిక నికర రుణ పరిమితి( ఎన్బిసి).. స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి ( జిఎస్ డి పి )లో ఒక శాతంగా నిర్ణయించినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి తెలిపారు. కోవిడ్ -19 తర్వాత 2020-21 ఆర్థిక సంవత్సరానికి.. రాష్ట్రాల రుణ పరిమితిని రెండు శాతం పెంచినట్లు పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( ఆర్ బీ ఐ) మార్గదర్శకాల మేరకు రుణాల కేటాయింపు ఉంటుందని తెలిపారు. స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి ( జిఎస్ డిపి )లో రాష్ట్రాల వార్షిక నికర రుణ పరిమితి ( ఎన్బిసి).. 2020-21 ఆర్థిక సంవత్సరంలో.. రాష్ట్రాలవారీగా వివరాలు తెలుపుతూ.. తెలంగాణకు 30, 102 కోట్లు, గత ఐదేళ్లలో అన్ని రాష్ట్రాల వాస్తవ బహిరంగ మార్కెట్ వివరాలు పేర్కొంటూ..2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి 56,209 కోట్లు, ఆఫ్ - బడ్జెట్ రుణాలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి 2,697 కోట్ల కేటాయింపులు జరిగినట్లు వివరించారు.

## బ్రో జోన్, ఫ్యాషన్ హబ్, మెన్స్ వేర్ నూతన షాపు ప్రారంభం.

- హెూల్ సేల్ రిటైల్ ధరకు లభించును.
- కాలేజీ స్టూడెంట్స్ కు లేటెస్ట్ న్యూ మోడల్ డ్రెస్సులు లభించును.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 04.** వలిగొండ మండల కేంద్రంలో బ్రో జోన్ ఫ్యాషన్ హబ్ నూతన షాపును ప్రోపరేటర్ రచ్చ మణిదీప్ సోమవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతపు వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా అందుబాటైన ధరలో తాము తెచ్చిన దరకు అత్య అధిక విలువను కలిగి ఉందని ఈ పట్టణానికి చెందిన కస్టమర్లకు సంతృప్తికరమైన ధరలకు ఆధునిక జిన్ ప్యాంట్లు టీ షర్టు ఫ్యాషన్ హబ్ లభించునని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రచ్చ యాదగిరి లక్ష్మి. రచ్చ సౌజన్య గణేష్. రచ్చ సునీత శ్రీనివాస్. చంద్రమ్మ సూర్యనారాయణ. అనూష. కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు

## చేగుంట విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఏకగ్రీవం, కరణం నర్సింలు,



**ఆగస్టు 04 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఈ రోజు చేగుంట మండల కేంద్రం లోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం లో ఏకగ్రీవంగా జరిగాయని ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన రామాయంపేట మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శంకర్ తెలిపారు. అధ్యక్షునిగా కరణం నర్సింలు,ఉపాధ్యక్షులుగా నారాయణరెడ్డి,షబ్బీర్ ఉన్నీస,ప్రధాన కార్యదర్శిగా సూర్యప్రకాష్,కోశాధికారిగా మహిపాల్ రెడ్డి,అసోసియేట్ ప్రెసిడెంట్ గా మ్యాకల చక్రపాణి,కార్యదర్శిగా సత్యనారాయణ,కార్యనిర్వహక కార్యదర్శిగా వీరమని,ప్రచార కార్యదర్శిగా రాజేశ్వర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైనారని వారు తెలిపారు.మండల అధ్యక్షునిగా ఎన్నికైన కరణం నర్సింలు మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి 2006 నుండి ఇప్పటివరకు ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్న0దుకు ప్రతి ఒక్కరికి పేరు,పేరున ధన్యవాదులు అని,ఈ మూడు సంవత్సరముల పీరియడ్ లో సంఘ భవనం ముందు ఖాళీ స్థలం లో అందరి సహాయ సహకారాలతో 4 కమర్షియల్ షటర్లు కట్టిస్తామని,విశ్రాంత ఉద్యోగులకు అన్ని వేళల అందుబాటులో ఉండి వారి సమస్యలు తీరుస్తానని అన్నారు.జిల్లా అధ్యక్షులు జగదీశ్చంద్ర మాట్లాడుతూ చేగుంట విశ్రాంత ఉద్యోగుల సంఘ కమిటీ రాష్ట్రం లోనే ఆదర్శ ప్రాయమని పది సంవత్సరాల క్రితం సంఘ భవనాన్ని నిర్మించుకున్న ఖ్యాతి వీరికి దక్కుతుందని,వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి మండల కేంద్రం లో స్వంతంగా భవనాన్ని ఏర్పాటు చేసుకోవాలని,వీరి ఐక్యమత్యం అందరికీ ఆదర్శప్రాయమని,ప్రతిసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అన్ని మండలాల్లో సాధ్యం కాదని వీరిని ఆదర్శంగా తీసుకొని అన్ని మండలాల్లో ఏకగ్రీవం అయ్యేటట్టు చూడాలన్నారు. వీరి ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేసిన వారిలో జిల్లా అధ్యక్షులు జగదీష్ చంద్ర, ఉపాధ్యక్షులు కామిశెట్టి రాములు,ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్,కోశాధికారి గోలీ కుమార్,కార్యదర్శి సత్యనారాయణ ఉన్నారు.

## సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు, చేగుంట మోడల్ స్కూల్ లో

డిఎస్పి నరేందర్ గౌడ్, అధ్యక్షతన




**ఆగస్టు 04 ( సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల కేంద్రంలోని చేగుంట మోడల్ స్కూల్లో నందు తూప్రాన్ సబ్ డివిజన్ షీ టీమ్స్ ఆధ్వర్యంలో సోమవారం నాడు సైబర్ క్రైమ్స్ మరియు పోక్సో కేసుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమానికి తూప్రాన్ డిఎస్పీ జె నరేందర్ గౌడ్, మరియు చేగుంట సబ్ ఇన్స్పెక్టర్, చైతన్యకుమార్ రెడ్డి, మరియు పోలీసు బృందం, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు విద్యార్థురాలు, షి టీం బృందం సభ్యులు, పాల్గొన్నారు

## రైతు కనబడుట లేదు, ఎరువుల బస్తాలు తెస్తా అని వెళ్ళిన వ్యక్తి, తిరిగి రాలేదు

**ఆగస్టు 04 ( సీ కే న్యూస్) చేగుంట:** వ్యవసాయ పని నిమిత్తం ఎరువు బస్తాలు తెస్తానని వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదు, వివరాలను వెళితే
గ్యాదరి కొమురయ్య,వయసు 55 సంవత్సరములు తండ్రి రాజయ్య వృత్తి వ్యవసాయము, గ్రామం కర్నాల్ పల్లి, గ్యాదరి కొమురయ్య తేదీ 20.07. 2025 నాడు చేగుంటలో ఎరువు బస్తాలు తెస్తానని ఇంట్లో చెప్పి వెళ్లిన వ్యక్తి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అప్పటినుండి చుట్టుపక్కల వెతికిన ఆచూకీ లభించలేదు మరియు బంధువులకు ద్వారా విషయం తెలిపారు,బందువులు కూడా వెతికిన,మరియు ఇప్పటివరకు అతని ఆచూకీ కనబడలేదు అతను ఇంట్లో నుండి వెళ్లేటప్పుడు తెలుపు రంగు షర్టు నలుపు రంగు ప్యాంటు ధరించినాడని అతని ఎత్తు సుమారు 5.7 చామన్ ఛాయ రంగు కలడని అతని భార్య గ్యాదరి ఎల్లవ్వ వయసు 50 సంవత్సరములు ,వృత్తి వ్యవసాయము నివాసం కర్నాలపల్లి గ్రామం, ఫిర్యాదు చేయగా చేగుంట పోలీస్ కెసు నమోదు చెసి దర్యాప్తు ప్రారంభించారు



## మణుగూరులో నూతన బ్లడ్ బ్యాంక్ ప్రారంభం...

### రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్..

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / మణుగూరు ప్రతినిధి, (సాయి కౌశిక్)ఆగస్టు 04,** మణుగూరులోని వంద పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నూతన ఏర్పాటుచేసిన రక్త నిల్వ కేంద్రం సోమవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, రిబ్బన్ కటింగ్ చేసి, బ్లడ్ బ్యాంక్ లో ఏర్పాట్లను పరిశీలించారు . రక్త నిల్వ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ స్వయంగా రక్తదానం చేసి ప్రజలకు రక్తదానంపై అవగాహన కల్పిస్తూ ఆదర్శంగా నిలిచారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..“రక్తదానం అంటే ప్రాణదానం, మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ఇతరరికి జీవం పోసే వరంగా మారుతుంది. గర్భిణీలు, తలసీమియా, సికిల్ సెల్, అనీమియా వంటి వ్యాధులతో బాధపడేవారు, ప్రమాదాల వల్ల గాయపడిన వారు రక్తానికి ముఖ్యంగా ఆధారపడుతారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సంవత్సరంలో కనీసం రెండు సార్లు రక్తదానం చేయాలిఅని పిలుపునిచ్చారు.రక్తదానం చేయడం ద్వారా రక్తహీనతతో బాధపడే గర్భిణీలు, తల సేమియా, సికిల్ సెల్, అనీమియా, వంటి రోగులకు మరియు ప్రమాదాల్లో గాయపడిన వారికి ఈ రక్తం ప్రాణ రక్షణగా మారుతుంది అన్నారు.
మణుగూరులో ఈ రక్త నిల్వ కేంద్రం ఏర్పాటు కావడం ద్వారా, అత్యవసర పరిస్థితులలో పేషెంట్లకు రక్తాన్ని సమీపంలోనే అందుబాటులోకి తేవచ్చు. ఇప్పటి వరకు రక్త అవసరాల కోసం ఖమ్మం, భద్రాచలం తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇకపై అది అవసరం లేదని కలెక్టర్ తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఇచ్చిన స్ఫూర్తితో డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు, ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సునీల్ మరియు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ముందుకు వచ్చి రక్తదానం చేశారు. సందర్భంగా 20 మంది రక్తదానం చేశారు. నూతనంగా ప్రారంభించిన రక్తనిల్వ కేంద్రానికి సరిపడా రక్త నిల్వల కోసం ఈ రక్తాన్ని ఉపయోగిస్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, మరియు శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గ్రామస్థాయిలో బీజేపీ పటిష్టతే లక్ష్యం

- ప్రతి కార్యకర్త తన బాధ్యత నెరవేర్చాలి
- గ్రామ అభివృద్ధికి కేంద్ర నిధులే ఆధారం
- రాష్ట్రం ఒక్క పైసా కూడా ఇవ్వడం లేదు
- కాంగ్రెస్ పాలన శూన్యంగా మారింది
- బీజేపీ అభివృద్ధిని ఇంటింటికీ తీసుకెళ్లండి
- స్థానిక సంస్థలన్నీ మన చేతిలోకి రావాలి



**సి కె న్యూస్ ప్రతినిధి:**గ్రామ స్థాయిలో భారతీయ జనతా పార్టీని పటిష్టం చేయడం ప్రతి కార్యకర్తదే బాధ్యతగా భావించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, స్థానిక సంస్థల ఎన్నికల ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి అన్నారు.
సోమవారం ఖమ్మం జిల్లాలోని వైరా మండల పరిధిలోని కొండకోడిమ గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో సమావేశమై, పార్టీ బలోపేతానికి మార్గదర్శకత్వం అందించారు.
గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యకలాపాల్లో రాష్ట్ర ప్రభుత్వ పాలుపంచుకోలేదని, కేంద్రం నుంచి వచ్చిన నిధుల ద్వారానే గ్రామాభివృద్ధి జరుగుతోందని పెద్దిరెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిపై శూన్య శ్రద్ధ కనబరుస్తోందని, ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధికి ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వకుండా తమ స్వప్రయోజనాలకే పరిమితమై ఉన్నారని మండిపడ్డారు.
“టీఆర్ఎస్ పాలనపై పదేళ్లలో ప్రజలు విరక్తి చెందారు.కానీ కాంగ్రెస్ పాలనకు ఏడాదిలోనే ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు అని విమర్శించారు. గ్రామాభివృద్ధిలో ప్రధాన భాగస్వామిగా ఉన్న బీజేపీ కేంద్ర పథకాల ద్వారా ఎంతో పనిచేస్తోంది. ఈ విషయాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలన్నదే ప్రతి కార్యకర్త లక్ష్యం కావాలి” అని చెప్పారు.
“ప్రతి గ్రామంలో మా అభ్యర్థి గెలవాలి. స్థానిక సంస్థలన్నీ మనవే కావాలి. జడ్పీటీసీ స్థాయి వరకూ మన అభ్యర్థులే నిలబడాలి. కార్యకర్తలు శక్తివంతంగా పనిచేస్తే విజయం మనదే” అని ఉత్తేజభరితంగా సూచనలు చేశారు.
అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. పలు వీధుల్లో నినాదాలు చేస్తూ ప్రజల మద్దతును కోరారు. “భారత్ మాతాకీ జై”, “బీజేపీ అభివృద్ధికి ఓటు వేసి” అంటూ పెద్ద ఎత్తున నినాదాలు వినిపించాయి.
ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ సీతారామాలయంలో పూజలు నిర్వహించిన పెద్దిరెడ్డి, స్థానికుడు కొప్పుల వెంకటకృష్ణ ఇంటి వద్ద గోమాతకు పూజలు చేశారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, నాయకులు దేవకీ వాసుదేవరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, తడుపునూరి రవీందర్, ఈదుల భద్రం,మండల అధ్యక్షులు దోసపాటి కళ్యాణ్, తొండపు సైదేశ్వరరావు, చింత నిప్పు రామారావు, దుద్దుకూరి కార్తీక్ దొంతుబోయిన నరసింహారావు, నోముల దుర్గ ప్రసాద్ దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ వ్యాధి గురించి సమాజ అవగాహన పెంచాలి.

- డాక్టర్ ఎస్. జయలక్ష్మి, డీఎం, హెచ్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్ట్ 04,**జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. డాక్టర్ ఎస్. జయలక్ష్మి, డీఎం %డ% హెచ్ ఓ ,పర్యవేక్షక సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు క్షేత్ర స్థాయిలో ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి బాధ్యత తీసుకోవడం యొక్క ప్రాముఖ్యతను చెప్పారు.సికిల్ సెల్ వ్యాధి గురించి సమాజ అవగాహన పెంచాల్సిన అవసరాన్ని ఆమె హైలైట్ చేశారు.సిబ్బందిని అట్టడుగు స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. అదనంగా, పోషక ఆరోగ్య ప్రయోజనాల కోసం మునగ (మునగకాయ) మొక్కల ప్రోత్సాహాన్ని ఆమె ప్రోత్సహించారు.ఈ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ పుల్లా రెడ్డి, డాక్టర్ తేజశ్రీ, ఎండీ ఫైజ్ మోహి ఉద్దీన్ జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్ సి లు) నుండి పర్యవేక్షక సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో కోలాహలంగా అభివృద్ధి పనుల జాతర.



- ఒక్కరోజే రూ .665.81కోట్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సావాలు.
- ఆదర్శ నియోజకవర్గాల నిలిపేందుకు అనునిత్యం తపిస్తున్నా.
- రహదారులు, ప్రజలకు మౌలిక వసతులు కల్పించేవరకు విశ్రమించను.
- అభివృద్ధి పనుల నాణ్యతాలోపం, జాప్యాన్ని సహించబోను.
- పనులు త్వరితగతిన పూర్తిచేయించే బాధ్యత అధికారులకే.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్ట్ 04,**కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో కొత్తగూడెం చుంచుపల్లి సుజాతనగర్లలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు జాతరను తలపించాయి. మూడు మండలాల పరిధిలో ఎన్ఆర్ఈజిఎస్, సిఆర్ఆర్, ఎస్సిఎస్పి, డిఎంఎఫ్టి, వివిధ సంస్థల సిఎస్ఆర్ నిధులు రూ.665.31కోట్లు మంజూరు కాగా ఈ నిధులతో పూర్తయిన పనులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోమవారం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు. కొత్తగూడెం పట్టణంలో జెన్కో సిఆర్ఆర్ నిధులు రూ.కోటితో నిర్మించనున్న బిసి బాలికల భవన సముదాయాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ఒక్కరోజే 103 పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరిగాయని, లక్ష్మిదేవిపల్లి మండల పరిధిలోని సాటివారిగూడెం, చాతకొండ, హమాలీ కాలనీ, సంజయ్ నగర్, అశోక్ నగర్ పంచాయతీల్లో రూ.414.5కోట్లు, చుంచుపల్లి మండలంలో రూ.64లక్షలు, సుజాతనగర్ మండలంలో రూ .87.37 లక్షలతో సిసి రోడ్లు, డ్రైన్లు, కమ్యూనిటీ హాళ్లు, ప్రభుత్వ భవనాలు, వాటర్ ట్యాంకుల ప్రారంభోత్సావాలు, శంకుస్థాపనలు చేశామని తెలిపారు. రాష్ట్రంలోనే కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపేందుకు తపిస్తున్నానని, ప్రజలకు మౌలిక వసతులు కల్పించేవరకు విశ్రమించబోనని స్పష్టం చేశారు. గ్రామాలు, బస్తీల్లో అభివృద్ధి నిధుల కేటాయింపులో ఎలాంటి వ్యత్యాసం ఉండబోదని, ప్రాధాన్యతా క్రమంలో నిధులు కేటాయించి అభివృద్ధి చేపడుతున్నామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా లోపం, జాప్యాన్ని సహించబోనని, దీనికి అధికారులే బాధ్యత వహించాలన్నారు. పనులు నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని, పూర్తయిన పనుల నిర్వహణ బాధ్యత మున్సిపల్, గ్రామపంచాయతి, ఇతర ప్రభుత్వ శాఖలదేనన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, గ్రంధాలయ చైర్మన్ వీరబాబు, సొసైటీ చైర్మన్ హన్మంతరావు, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, ఈఈ వెంకటేశ్వర్ రావు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిర, పంచాయతిరాజ్ డిఈ రామకృష్ణ, ఏఈ శివలాల్, మిషన్ భగీరథ అధికారులు, విద్యుత్ శాఖా, ఐటిసిపి అధికారులు, వ్యవసాయ శాఖ, నాయకులు చంద్రగిరి శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్, సత్యనారాయణాచారి, నేరెళ్ల రమేష్, నేరెళ్ల శ్రీనివాస్, జగన్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మిర్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నుంచి రాజకీయ మార్పు పునాది!

- కాంగ్రెస్-బీఆర్ఎస్ పాలనలపై ప్రజల విరక్తి
- స్థానిక ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టనున్న ఖమ్మం
- బూత్ స్థాయిలో ప్రచారమే విజయ రహస్యం
- మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, స్థానిక సంస్థల ఎన్నికల ఖమ్మం జిల్లా ఇంచార్జ్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి



**సి కె న్యూస్ ప్రతినిధి:**తెలంగాణ రాజకీయ సమీకరణాల్లో ఇప్పుడు ఖమ్మం జిల్లా కేంద్రబిందువుగా మారింది. గతంలో ఎన్టీఆర్‌కు అండగా నిలిచిన ఈ జిల్లా, ఇప్పుడు ప్రధాని మోదీకి నైతిక మద్దతు తెలుపుతోంది. రాజకీయంగా నిరాశకు గురైన ప్రజలు, ప్రభుత్వ విధానాలపై అసహనం వ్యక్తం చేస్తున్న యువత ఈసారి మార్పు కోసం ముందుకు వస్తున్నారనీ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, స్థానిక సంస్థల ఎన్నికల ఖమ్మం జిల్లా ఇంచార్జ్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి పేర్కొన్నారు
ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించిన 'మహా సంపర్క్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మీడియా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.
“ఈ జిల్లా గతంలో ఎన్టీఆర్‌కు రాజకీయ బలం ఇచ్చింది. అదే ప్రజలు ఇప్పుడు ప్రధాని మోదీ నాయకత్వంలో బీజేపీకి శక్తిని ప్రసాదించబోతున్నారు. ఖమ్మం జిల్లాలో రాజకీయ వాతావరణం మారుతోంది. ప్రజలంతా మార్పు వైపు మొగ్గు చూపుతున్నారు. మేము బూత్ స్థాయిలో ప్రచారం నిర్వహించి, అభివృద్ధిని వివరించనున్నాం” అన్నారు. అదేలా ఉండగా
“బీఆర్ఎస్ కుటుంబ కలహాలతో అలజడి. కాంగ్రెస్ ప్రభుత్వంలో శూన్యతే మిగిలింది. సమన్వయం లేక ప్రభుత్వం చీలిపోయినట్లయింది. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితి ఎంత దుర్భరమో ప్రజలు చూస్తున్నారు” అన్నారు. యువతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు.
“ఖమ్మం జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రతి బూత్‌లో 'మహా సంపర్క్అభియాన్' సమావేశాలు నిర్వహించనున్నాం. మోదీ గారి నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోంది. అదే అభివృద్ధిని రాష్ట్రంలోకి తీసుకురావడానికి బీజేపీని పట్టాలి,” అన్నారు.
బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో అత్యధిక విజయం సాధించడమే మా లక్ష్యం. గతంలో టీడీపీ వర్గాలు ఇప్పుడు బీజేపీలోకి వచ్చి పార్టీకోసం పని చేస్తున్నాయి. రాష్ట్రంలో ముగ్గురు మంత్రులు ఖమ్మం జిల్లాకు ఉన్నా అభివృద్ధి నిధులు రావడం లేదు. హాస్టళ్లలో విద్యార్థులకు కనీస వసతులు లేవు. ఇది పాలన వైఫల్యానికి ప్రత్యక్ష నిదర్శనం” అన్నారు.
ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి నేతలు దేవకీ వాసుదేవరావు, ఇవి రమేష్, నున్న రవికుమార్, పుల్లారావు యాదవ్, దొంగల సత్యనారాయణ, నంబూరి రామలింగేశ్వరరావు, అల్లిక అంజయ్య, జ్వాలా నరసింహారావు, గడిల నరేష్, ధనియాకుల వెంకటనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ కార్యక్రమానికి బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు

- చర్లపల్లి స్టేషన్ లో వీడ్కోలు పలికిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఆగస్టు 04,**
టీపీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున బయలుదేరుతున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు సెండాఫ్ ఇచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 5, 6, 7 తేదీల్లో ఢిల్లీలో జరిగే 'చలో ఢిల్లీ' కార్యక్రమం ద్వారా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బీసీ నాయకులు సోమవారం చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ప్రత్యేక రైలులో బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల అమలు కోసం ముందుకు రావాల్సిన రాజకీయ పార్టీలు రెండు నాలుకల ధోరణి అవలంబించడం సిగ్గుచేటని, కాంగ్రెస్ పార్టీ 42% రిజర్వేషన్ లు ఇస్తామంటే బిజెపి పార్టీ మద్దుతు ఇవ్వకుండా మోసం చేస్తుందని పార్లమెంట్ సమావేశంలో బిల్లును ప్రవేశ పెట్టాలని లేకపోతే రాబోయే రోజులు బీసీ లు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన 42% బీసీ ల రిజర్వేషన్ ల బిల్లు ను అమలు అయ్యే వరకు కలిసికట్టుగా ముందుకు సాగాలని ఇందుకు పార్టీలకు అతీతంగా బీసీ నాయకులకు పిలుపునిచ్చారు.

## ఉద్యమ నాయకురాలు జాడీ మంజులకు పరామర్శ.

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఆగస్టు 04,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైటర్ బస్తి నందు జాడి మంజుల ఉద్యమ నాయకులను పరామర్శించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సభ్యులు. గత కొంతకాలంగా గుండె కాలేయ ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇటీవల కాలంలో హైదరాబాద్ మహావీర్ హాస్పిటల్ నందు వైద్యం చేయించుకుని తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటూ ఉన్నట్టు తెలిసిన సమాచారం మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సభ్యులు, జాడి మంజులను కలిసి ఆమెను ఆరోగ్య సమాచారం తెలుసుకుని పరామర్శించినారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ
జాడి మంజుల ఎన్నో ప్రగతిశీల ఉద్యమాలు చేసిందని ఈ సమాజ స్త్రీల మార్పుకు తన వంతు ఆమె కృషి చేసిందని ఇటువంటి పరిస్థితి రావడం బాధాకరమైన విషయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాడి మంజులకు ప్రెస్ క్లబ్ తరఫున కొంత ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ జాయింట్ సెక్రెటరీ ముత్యాల రాజేష్, జక్కుల పాల్గొన, కత్తి బాలకృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## సంఘీభావ ర్యాలీకి సిపిఐ సంపూర్ణ మద్దతు

పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కార్యకర్తలకు పిలుపు




**సి కె న్యూస్ ప్రతినిధి:**అమెరికా అండతో ఇజ్రాయిల్ పాలస్తీనాపై చేస్తున్న దాడులను నిరసిస్తూ పాలస్తీనాకు సంఘీభావంగా ఈనెల ఏడున జరిగే సంఘీభావ ర్యాలీకి సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, నగర సమితి బాధ్యుల సంయుక్త సమావేశం సోమవారం గిరిప్రసాద్ భవన్ లో జరిగింది. మహ్మద్ సలాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో దండి సురేష్ మాట్లాడుతూ గాజాలో వేల మంది మరణిస్తున్నారని కేవలం సంపదపై కన్నేసి మాత్రమే ఇజ్రాయిల్ దాడి చేస్తుందన్నారు. కనీస యుద్ధ నీతిని మరిచిపోయిందని సురేష్ తెలిపారు. పసి పిల్లలు, వృద్ధులు, మహిళలు అనే తేడా లేకుండా జనావాసా ప్రాంతాలపై బాంబు దాడులు చేస్తుందని -ఇప్పటికే 52వేల మరణించినట్లు వివిధ అంతర్జాతీయ సంస్థలు వెల్లడించాయని ఆయన తెలిపారు. ఇందులో 20 వేల మంది పిల్లలు ఉన్నారని సురేష్ అన్నారు. అమెరికా ప్రపంచ దేశాలపై పెత్తనం చేయాలన్న కాంక్షతో పాలస్తీనాపై దాడికి ఇజ్రాయిల్ను ప్రోత్సహిస్తుందన్నారు. ఖమ్మంలో ఏడున జరిగే సంఘీభావ ర్యాలీలో సిపిఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్%ష్ట్ర% ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇజ్రాయిల్ దుర్మార్గంపై కవుల నిరసన గళం




సి కె న్యూస్ ప్రతినిధి: పాలస్తీనాపై ఇజ్రాయిల్ దౌర్జన్యాన్ని అనేక మంది కవులు నిరసిస్తూ గళమెత్తారు.

ఆగస్టు 7 న ఖమ్మంలో రాజకీయ పార్టీలు, వివిధ ప్రజాసంఘాలు తలపెట్టిన పాలస్తీనా సంఘీభావ ర్యాలీ కి అనుబంధంగా టెండర్ రూట్స్ పాఠశాలలో సోమవారం కవి సమ్మేళనం జరిగింది.

ఖమ్మంలోని టెండర్ రూట్స్ పాఠశాలలో జరిగిన ఈ కవిసమ్మేళనంలో అనేక మంది కవులు పాల్గొన్నారు. వీరిలో స్థానిక కవులతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కవులు కూడా పాల్గొన్నారు . కవులు తమ రచనల ద్వారా యుద్ధ విధ్వంసం, పాలస్తీనా ప్రజల బాధలు, శాంతి కోసం పిలుపునిచ్చారు .

ఈ కవిసమ్మేళనం ఈ సందర్భంలో పాలస్తీనా ప్రజల బాధలను హైలైట్ చేయడానికి, ఇజ్రాయిల్ దాడులను ఖండించడానికి ఒక వేదికగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కవిసమ్మేళనం ప్రధాన ఉద్దేశం పాలస్తీనా ప్రజలపై జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలను ఖండించడం, వారి పట్ల సానుభూతిని వ్యక్తం చేయడం. ఈ అంశం ఇతివృత్తంగానే కవులు కవితలు చదివారు. కవులు ప్రసేన్, సీతారాం, రవిమారుత్, రమణ, కపిల రాం కుమార్, కటుకోజ్వల, తోట సుభాషిణి, ఇబ్రహీం నిర్గుణ్, రాధ, మణి కుమారి, శ్రీలక్ష్మి, ఆనందాచారి, వి ఆర్ తూములూరి, సిహెచ్ ఆంజనేయులు, ఉరిమళ్ల సునంద తదితర అనేక మంది కవులు తమ కవితల్లో ఆగ్రహం, ఆవేదన వినిపించారు.

ఈ కార్యక్రమంలో కవులు తమ కవితల ద్వారా సామాజిక న్యాయం, శాంతి, మానవీయ సందేశాన్ని ప్రజలకు అందించే ప్రయత్నం చేసారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో సామాజిక చైతన్యాన్ని పెంపొందించడానికి ఒక మార్గంగా ఉపయోపడింది.

కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక సాహితీవేత్తలు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ కవిసమ్మేళనంలో కవులు పాలస్తీనా సంఘర్షణకు సంబంధించిన వివిధ ఇతివృత్తాలను ఎంచుకున్నారు.

స్థానిక సాహితీ సమాజంలో కవులు, రచయితలు ఈ సమ్మేళనం ద్వారా తమ సామాజిక బాధ్యతను నిర్వర్తించినట్లు గర్వపడవచ్చు.


## ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినుల అస్వస్థతపై మాజీ ఎంపీ నామ ఆరా



సి కె న్యూస్ ప్రతినిధి: ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో పలువురు బాలికలు సోమవారం ఉదయం అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆరా తీశారు. విద్యార్థినులు ప్రస్తుతం కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, వారి ఆరోగ్య పరిస్థితి పై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైతే మెరుగైన వైద్యం కోసం వారిని జిల్లా కేంద్రానికి తీసుకువెళ్ళి వైద్యం అందించాలన్నారు. గత పదిహేడవ లోక్ సభ సమయంలో తన నిధులు నుండి కేటాయించిన అంబులెన్సు స్థానిక కల్లూరు ప్రభుత్వ హాస్పిటల్లో నే అందుబాటులో ఉందని గుర్తు చేశారు. ఇటువంటి ఘటనలు జరిగిన ప్రతిసారీ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతూనే, సమస్యల మూలాలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఆశ్రమ పాఠశాలలు గిరిజన పిల్లలకు విద్య అందించే ముఖ్య కేంద్రాల్లో సరైన పర్యవేక్షణ లేకపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. విద్యార్థుల ఆహార నాణ్యత, పరిసరాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల రాష్ట్రంలో జరుగుతున్న వరుస సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలల నిర్వహణపై సమగ్ర సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థినులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పాలని స్థానిక బిఆర్ఎస్ నాయకులతో పాటు అధికారులను కోరారు. ఈ ఘటనపై నిష్పాక్షికంగా విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని నామ పేర్కొన్నారు.

## మీ ఇంటి కోసం మా పోరాటం

- నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి




సి కె న్యూస్ ప్రతినిధి: నారాయణఖేడ్ భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ గారికి అర్హులైన గత ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు లాటరీ సిస్టం ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం అందించారు.

మాజీ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...

గత ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు లాటరీ సిస్టం ద్వారా అర్హులైన నిరుపేదలకు వాటిని కేటాయించామని వారికి వెంటనే వాటిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

లేనిపక్షంలో వారి కోసం బిఆర్ఎస్ పార్టీ ఎటువంటి పోరాటానికైనా సిద్ధమేనని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 04, కరకగూడెంలోని కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కలెక్టర్ పాఠశాల లోని తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, వంటగది మరియు మరుగుదొడ్లను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో మమేకమై వారికి అందుతున్న సదుపాయాలు విద్య బోధన ఏమైనా సమస్యలు ఉన్నాయా? మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో బాలికలకు సమగ్ర విద్యను అందించడంలో కస్తూరిబా బాలికల విద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. విద్యార్థులకు నాణ్యమైన వసతులు, భద్రతా ప్రమాణాలు, ఆరోగ్యకరమైన ఆహారం కల్పించాల్సిన బాధ్యత మనపై ఉంది. ప్రతి విద్యార్థి చదువులో ఉన్నత స్థాయికి చేరేందుకు అవసరమైన పరిసర వాతావరణం పాఠశాలలో ఉండాలి. మౌలిక వసతుల కల్పనలో రాజీ ఉండరాదు కలెక్టర్ స్పష్టం చేశారు.పరిసరాలు పరిశుభ్రత తప్పకుండా పాటించాలి. మరియు విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనం అందించాలి అని ఆదేశించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు.పాఠశాల ఆవరణలో మునగ, కరివేపాకు, ఉసిరి మొక్కలను విస్తృతంగా నాటాలన్నారు. విద్యార్థులకు ఔషధ మొక్కలు పై అవగాహన కల్పించాలని అన్నారు.

పాఠశాలల్లో మురుగునీరు బయటకు వెళ్లేందుకు వీలుగా డ్రైనేజీ నిర్మించాలని దీనివల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారని కలెక్టర్ దృష్టికి ఉపాధ్యాయులు తీసుకురాగా డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం కలెక్టర్ కరకగూడెంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నవోదయ పాఠశాలలో ఏర్పాటు చేసిన తరగతి గదిలు, మరుగుదొడ్లు ఇతర మౌలిక సదుపాయాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వృత్యా సంవత్సరంలో నవోదయ పాఠశాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

పరిశీలనలో కలెక్టర్ వెంట మండల విద్యాశాఖ అధికారి మంజుల, తాసిల్దార్ ఘంటా ప్రతాప్, డిప్యూటీ తాసిల్దార్ కాంతారావు, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, ఆర్ ఐ కృష్ణ ప్రసాద్ మరియు ఏఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మా భూమిని మాకు ఇప్పించండి




- దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- విలేకరుల సమావేశంలో బాధితుడు అలవాల కృష్ణయ్య

సి కె న్యూస్ ప్రతినిధి: అన్నదమ్ములుగా ఉమ్మడిగా కొనుక్కున్న భూమిని సాగు చేసుకుంటున్న క్రమంలో తనకు తెలియకుండా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా దాడి చేసి చంపేందుకు ప్రయత్నం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అలవాల కృష్ణయ్య కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అలవాల కృష్ణయ్య మాట్లాడారు. ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, చెన్నూరు గ్రామానికి చెందిన అలవాల బసవయ్య, అలవాల కృష్ణయ్య అన్నాదమ్ములు. వీరు ఉమ్మడిగా భూమిని కొనుగోలుచేసి సాగు చేసుకుంటున్న క్రమంలో అలవాల బసవయ్య తమ్ముడు కృష్ణయ్య భూమిని తెలియకుండా ఇతరులకు అమ్మినట్టు రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా తెలిసి అడిగినందుకు తనతో పాటు తన కూతుల్లపై దాడి చేశారని ఆరోపించాడు. ఈ విషయమై స్థానిక కల్లూరు పోలీసులకు ఫిర్యాదు చేసామన్నారు. తన కూతురు ఫిర్యాదు పై కేసు నమోదు చేసి తన ఫిర్యాదును పోలీసులు పట్టించుకోలేదని, ఖమ్మం పోలీస్ కమిషనర్ కు కూడా ఫిర్యాదు చేశానని తెలిపాడు. తన భూమిని అక్రమ ఇతరులకు అమ్మి రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా తనను చంపేందుకు ప్లాన్ ప్రకారం దాడి చేసి చెయ్యి విరగ్గొట్టారని వారిపై కఠిన చర్యలు తీసుకొని తన భూమిని తనకు ఇప్పించాలని కృష్ణయ్య జిల్లా అధికారులను వేడుకున్నాడు. ఈ విలేకరుల సమావేశంలో కందిమల్ల రత్నకుమారి, బసవయ్య, అలవాల మణి, కందిమల్ల కృష్ణయ్య, గూడ బసవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు బంగార పతకాలు సాధించిన సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివిశంకర్ రావు.



సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 04, ఆగస్టు 2వ తారీఖు నుండి ఆగస్టు 7 వరకు కేరళలో నిర్వహించే జాతీయస్థాయి మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీస్టైల్ జిమ్ కు చెందిన డివి శంకర్రావు అనే 73 సంవత్సరాల క్రీడాకారుడు బైపాస్ సర్జరీ అయినా కూడా లెక్కచేయకుండా 6 నెలల ఆనతి కాలంలోనే జిల్లా రాష్ట్రస్థాయిలో బంగారు పతకాలు సాధించడమే కాకుండా జాతీయస్థాయిలో 83 కేజీల విభాగంలో నాలుగు బంగారు పతకాలు సాధించడం జరిగింది. స్క్వాట్స్ విభాగంలో 60 కేజీలు బరువెత్తి బంగారు పతకం, మరియు బెంచ్ ప్రెస్ విభాగంలో 60 కేజీల బరువెత్తి బంగారు పతకం , మరియు డెడలిఫ్ట్ విభాగంలో100 పేజీల బరువెత్తి బంగారు పతకం ఈ మూడు కలిపి 220 కేజీల బరువెత్తి టోటల్ మొత్తం మీద కూడా కలిపి మరో బంగారు పతకం రావడం చేత తెలంగాణ రాష్ట్రానికి నాలుగు బంగారు పతకాలు తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా డివిశంకర్ రావు మాట్లాడుతూ నన్ను అతి తక్కువ ఆరు నెలల ఆనతి కాలంలోనే బైపాస్ సర్జరీ అయినప్పటికీ దాన్ని దృష్టిలో ఉంచుకొని కూడా నాకు కఠోర శిక్షణ ఇచ్చినటువంటి కోచ్ జివి రామిరెడ్డి కి మరియు మరో ఇంటెన్సివ్ ట్రైనర్ అయినటువంటి డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ కి దీనికి సహాయ సహకారాలు అందించిన మహంతి వెంకటకృష్ణాజీకి గుగులోతు శోభన్ నాయక్ కు మరియు శ్రీగాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం, భద్రాద్రి కళాభారతి, వాకర్స్ అసోసియేషన్, మరియు పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, తనకు సహకరించిన యావత్ ప్రజానీకానికి, ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసినారు.

## రైతులను మోసగిస్తే కఠిన చర్యలు.

**పత్తికొండ ఏడిఏ మోహన్ విజయ్ కుమార్.**

**మండల వ్యవసాయ అధికారి ఉషారాణి.**

దేవనకొండ సి కే న్యూస్ మండల పరిధిలోని స్థానిక రైతు భరోసా కేంద్రం నందు ఫర్టిలైజర్ దుకాణాల యజమానులతో పత్తికొండ ఏడిఏ మోహన్ విజయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ఉషారాణి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లు అందరూ స్టాక్ బోర్డు లో ప్రతిరోజు రేట్లు ఉంచాలి అని అలాగే అనుమతి లేని బయో మందులు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాము అని ప్రతి ఫర్టిలైజర్ షాపు కచ్చితంగా రైతులకు బిల్లు ఇవ్వాలని పేర్కొన్నారు. అనంతరం రైతు సేవా కేంద్రం సిబ్బందితో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది అని నేటి నుంచి పంట నమోదు చేయవాలని సిబ్బందికు తెలియజేసినారు.గ్రామంలోని రైతులు మీరు ఏ పంట వేసినారు ఆ పంట నమోదు చేయించుకోవాలని కోరారు. ఒక పంట వేసి మరొక పంటను నమోదు చేయించుకోరాదు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ రంగన్న, అబ్దుల్ సలాం ,మల్లికార్జున మరియు రైతు సేవ కేంద్ర సిబ్బంది, అగ్రి డీలర్స్ పాల్గొన్నారు.



## వాణిజ్యం సరదాగా ఉంటుంది.....

వాణిజ్యం అందరికీ ముఖ్యం...




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 04, ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల పాల్వంచలో అంతర్జాతీయ వాణిజ్య దినోత్సవం డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముందుగా డిపార్ట్మెంట్ కామర్స్ లెక్చరర్ బి రమేష్ స్వాగతం తెలియజేయగా, ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ మాట్లాడుతూ.. అంతర్జాతీయ వాణిజ్య దినోత్సవం అనేది ప్రపంచ ఆర్థిక వృద్ధి మరియు సాంస్కృతిక మార్పిడిలో అంతర్జాతీయ వాణిజ్యం యొక్క ప్రాముఖ్యతను గుర్తించే రోజు అని ఇది ప్రతి సంవత్సరం ఆగస్టు 1 వ సోమవారం నాడు జరుపుకుంటారని ఈ రోజున, ప్రపంచ వాణిజ్యం యొక్క ప్రాముఖ్యత మరియు పరస్పర అనుసంధాన ప్రపంచంలో దాని పాత్ర గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తారు అని ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ హెచ్ ఓ డి పారెల్లి శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో అంతర్జాతీయ వాణిజ్యం ప్రాముఖ్యత దాంట్లో ఉన్నటువంటి అంశాలు సాంప్రదాయక వాణిజ్యం మరియు డిజిటల్ వాణిజ్యానికి మధ్య గల భేదాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో వ్యాసరచన మరియు వకృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు ప్రిన్సిపల్ చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కోటగిరి రాంబాబు వందన సమర్పణ చేయగా కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జై మాధవి డాక్టర్ టీ అరుణకుమారి డాక్టర్ కొండలరావు డాక్టర్ వేముల కామేశ్వరరావు డాక్టర్ ఎన్ శ్రీదేవి విమల దీపిక పవన్ పర్వీన్ లీల ధర్మరాజు శ్రీను వెంకటకృష్ణ, రమేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మొక్కలు నాటిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



సి కె న్యూస్ ప్రతినిధి: సత్తుపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో సత్తుపల్లి మున్సిపల్ ఆఫీస్ కు ఎదురుగ గల ఫుట్ పాత్ రోడ్డు వద్ద గల కాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్

మొక్కలు నాటటమే కాదు ఆ నాటిన మొక్కలు సంరక్షణ బాధ్యత తీసుకొవాలి అని, ప్రతి ఒక్కరూ పర్యావరణ బాధ్యత గా మొక్కలు నాటాలి అని మరియు పరిశుభ్రత చేపట్టాలని ప్రజలకు ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దంపతులు తెలియజేశారు

ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ నరసింహ,సత్తుపల్లి ఏ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది,సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహ రావు, చల్లగుల్ల కృష్ణ రావు, కమల్ పాషా, మానుకోట ప్రసాద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్ యస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వేగం పెంచాలి

- మెదక్ జిల్లాలో అంగన్వాడి కేంద్రాల పనితీరు ఆదర్శం
- నిరంతరాయ విద్యుత్ సరఫరా దిశగా
- పటిష్ట చర్యలు
- ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



**ఆగష్టు 04 (సీ కే న్యూస్) చేగుంట:**ఫ్రైడే డ్రై డే సమర్థవంతంగా అమలు కావాలి చేగుంట మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేగుంట మండలంలోని కసాన్ పల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించి అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాల, క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పనులను, పరిశీలించారు.

ముందుగా మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్య బోధన విధానాన్ని స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు ఆదర్శవంతంగా నిలుస్తాయన్నారు.గర్భిణీలకు చిన్నపిల్లలకు,పౌష్టికాహారం అందించడంలో రాజీ పడేది లేదని, ప్రభుత్వం అందించిన మెనూ ప్రకారం పోషకాహారం అందించాలన్నారు, అనంతరం ఇందిరమ్మండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలిస్తూ పేదవారికి సొంత ఇంటి కల నెరవాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని అత్యంత నిరుపేదలకు అన్ని అర్హతలు పరిశీలించి ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని త్వరితగతిన ఇండ్లు నిర్మించుకొని దశలవారీగా బిల్లులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో పర్యటించి ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసర పరిశుభ్రతపై తీసుకోవాల్సిన చర్యలను, పంచాయతీ సెక్రెటరీ, ఆశ కార్యకర్తలకు వివరిస్తూ మీరు నిల్వ లేకుండా చూడాలని దోమల లార్వాలను సమూలంగా నిర్మూలించేందుకు, ఆయిల్ బాల్స్ వేయడంతో పాటు, ఫాగింగ్ చేయించాలన్నారు.

తదుపరి విద్యుత్ సబ్ స్టేషన్ పరిశీలించి,సబ్ స్టేషన్ ద్వారా విద్యుత్ సరఫరా అయ్యే విధానాన్ని సంబంధిత విద్యుత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు, నిరంతరాయ విద్యుత్ అందించడానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని సబ్ స్టేషన్ లో సమస్యలు తలెత్తకుండా అందుబాటులో ఉంటూ విద్యుత్ సరఫరాను అందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్నారెడ్డి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కల్లూరు బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ పై సమగ్ర విచారణ జరపాలి: భూక్యా వీరభద్రం




**సి కె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం పరిధిలోని కల్లూరు బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో సోమవారం ఉదయం తీవ్ర ఫుడ్ పాయిజన్ చోటుచేసుకుంది. హాస్టల్‌లో ఉంటున్న 80 మంది విద్యార్థినులందరూ ఉదయం కిచిడీ తిన్న వెంటనే వారిలో 20 మంది విద్యార్థినులు కడుపు నొప్పి, వాంతులు, విరోచనాలు, తలనొప్పి, బలహీనతతో అస్వస్థతకు గురయ్యారు. వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

ఈ ఘటనతో గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో వరుసగా జరుగుతున్న ఈ తరహా ఘటనలు విద్యార్థుల భద్రతపై సందేహాలను కలిగిస్తున్నాయి. ఇది ఘోర నిర్లక్ష్యానికి నిదర్శనం.అని తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది,

ఈ సంఘటనపై స్పందించిన తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖకు చెందిన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులు ఫుడ్ పాయిజన్‌కి గురవడాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని గిరిజన సంఘం డిమాండ్ చేసింది, ఇది చిన్న విషయం కాదు. ఈ ఘటనపై ప్రభుత్వ ఉన్నత స్థాయి విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఇకనైనా విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రభుత్వం సీరియస్ అవాలి.”

ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా అన్ని ఆశ్రమ పాఠశాలల్లో ఆహార ప్రమాణాలు, హాస్టల్ సదుపాయాలపై సర్వే నిర్వహించి తక్షణమే మెరుగుదల చర్యలు చేపట్టాలని గిరిజన సంఘం డిమాండ్ చేస్తోంది.

ఫుడ్ పాయిజన్ గురైన గిరిజన బాలికలకు మెరుగైన వైద్యం ప్రభుత్వ యంత్రాంగం అందించాలని డిమాండ్ చేశారు.

# తల్లాడ మండలం లో పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



**సి కె న్యూస్ ప్రతినిధి:** అన్నారిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ మారెల్లి మల్లికార్జున రావు అనారోగ్యం కారణం గా వారిని కలుసుకొని, వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని పరామర్శించారు

అన్నారిగూడెం గ్రామం లో కి “శే”లు రమణ రాఘవయ్య దశ దీన కర్మ కార్యక్రమం లో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

అన్నారిగూడెం గ్రామం లో ఇటీవల మరణించిన కి” శే “లు శెట్టి లక్ష్మి నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

రామచంద్రపురం గ్రామం లోకి”శే”లు కందుల శ్రీదేవి దశ దీన కర్మ కార్యక్రమం లో పాల్గొని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

ఈ కార్యక్రమం లో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, అన్నారిగూడెం, కల్లూరు ఏ ఎం సి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మల్లారం, రామచంద్రపురం, తల్లాడ మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, నాయకులు పాల్గొన్నారు..

## నులి పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలి...




- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఆగస్టు 11న జిల్లాలో 19 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలందరికి తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేయాలి
- ఆగస్టు 11న మిస్ అయ్యే పిల్లలకు ఆగస్టు 18న మాత్రలు వేయాలి
- నులిపురుగుల నివారణకు మందుల పంపిణీపై జిల్లా కలెక్టర్ సమీక్ష

**సి కె న్యూస్ ప్రతినిధి:**నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, కలెక్టరేట్ సమావేశ మందిరంలో నులి పురుగుల నివారణకు చేపట్టే అల్బెండజోల్ మందుల పంపిణీ కార్యక్రమంపై సోమవారం జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నులి పురుగుల నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని, 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నులిపురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా అందించాలని, లేని పక్షంలో పిల్లల ఎదుగుదలపై ప్రభావం పడుతుందని అన్నారు.

నులి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటి వల్ల రక్తహీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చునని అన్నారు. నులి పురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం, పోలియో తరహాలో ప్రతి ఒక్కరికి చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో పిల్లలకు మందుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో నులి పురుగుల పంపిణీ సమయంలో ఎక్కడైనా విద్యార్థులకు సైడ్ ఎఫెక్ట్స్ వస్తే చికిత్స అందించేందుకు వైద్య బృందాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.

ఆగస్టు 11న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో 19 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలందరికి తప్పనిసరిగా మాత్రలు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆగస్టు 11 నాడు మాత్రలు అందించని విద్యార్థులకు తప్పనిసరిగా ఆగస్టు 18 నాడు అందించాలని అన్నారు.

విద్యా సంస్థల బయట ఎవరైనా పిల్లలు ఉంటే వారికి కూడా తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మందులు అందేలా కార్యాచరణ చేయాలని అన్నారు. మాత్రలు ఇంటికి తీసుకెళ్లడానికి ఇవ్వకూడదని, పాఠశాలల్లోనే టీచర్ల సమక్షంలోనే మందులు వేయాలని అన్నారు. వైద్య అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్ వాడి టీచర్లకు, ఆశ కార్యకర్తలు, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాల టీచర్లకు అవసరమైన శిక్షణ, అవగాహన కల్పించాలని కోరారు.

ప్రతి అంగన్వాడీ కేంద్రం, ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలలకు నులి పురుగుల మాత్రలు ఏ పి. హెచ్.సి నుంచి వెళ్ళాలో మ్యాప్ చేసి పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలకు ముందస్తు సమాచారం అందించి పూర్తి స్థాయిలో విద్యార్థులు ఆ రోజు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

గ్రామాలలో స్థానిక నాయకులు, పంచాయతి కార్యదర్శులు సైతం తమ గ్రామాలలో పూర్తి స్థాయిలో విద్యార్థులకు మాత్రలు అందేలా పర్యవేక్షించాలని, కార్యక్రమం గురించి గ్రామంలో దప్పు చాటింపు వేయించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్య నభ్యసిస్తున్న ప్రతి పిల్లవాడికి తప్పని సరిగా మాత్రలు అందే విధంగా జిల్లా విద్యా శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని, పాఠశాలలకు జాతీయ నూలిపురుగుల నివారణ దినోత్సవ నిర్వహణ, మాత్రల పంపిణీపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ఈ నెల 5 నుండి 8 వరకు మండల స్థాయిలో మండల అధికారులతో మండల టాస్క్ ఫోర్స్ సమావేశాలను చేపట్టాలన్నారు. నులిపురుగుల నివారణ మాత్రల కార్యక్రమం విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమం అమలు పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ ఒక్క విద్యార్థి మిగలకుండా ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా మాత్రలు అందజేయాలని అన్నారు.

జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ, జిల్లాలో అవసరమైన మేర నులిపురుగుల నివారణ మాత్రలను అందుబాటులో ఉంచుకున్నామని, 1339 మంది ఆశావర్కర్లు, 1750 అంగన్ వాడి టీచర్లు, 1260 వైద్య సిబ్బంది, 1618 పాఠశాల జూనియర్ కళాశాలల ప్రతినిధులు నులి పురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు.

నులి పురుగుల నివారణ కోసం మందుల పంపిణీ కార్యక్రమం కోసం వివిధ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి జూనియర్ కళాశాలలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుకునే పిల్లలందరికీ ఆగస్టు 11న నులి పురుగుల నివారణ మందులు వేయాలని అన్నారు. ఆగస్టు 11న వేయని వారికి ఆగస్టు 18 నాడు మాప్ అప్ డే సందర్భంగా మందులు వేయాలని అన్నారు.

జిల్లాలోని 1840 అంగన్వాడి కేంద్రాల్లోని 74 వేల 641 పిల్లలకు, 1263 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 334 ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలోని 19 సంవత్సరాల లోపు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణి చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నిర్విరామ సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 13 మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**సి కె న్యూస్ ప్రతినిధి:**ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించిన అధికారులు, సిబ్బందికు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో జూలై నెలలో పదవి విరమణ పొందిన 13 మంది అధికారులు, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.

డిపిఆర్ఓ కార్యాలయ డ్రైవర్ బి. నరసయ్య, ఇంటర్మీడియట్ విద్యా విభాగానికి సంబంధించి ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాస రావు, ప్రిన్సిపాల్, ఏ. వెంకటేశ్వర్లు, లైబ్రేరియన్ సత్యనారాయణ, హిస్టరీ జూనియర్ లెక్చరర్ పి.వి. నాగేందర్ రావు, హార్టికల్చర్, సెరీకల్చర్ విభాగం సూపరింటెండెంట్ ఎస్. విజయ కుమార్, వైద్యారోగ్య శాఖ సి.హెచ్.ఓ. డాక్టర్ కే సుధారాణి, ఎంపి హెచ్ఎస్ విజయ్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ అసిస్టెంట్ ఎన్. ఎల్లస్వామి, గిరిజన సంక్షేమ శాఖ లో సహాయ గిరిజన అభివృద్ధి అధికారి జహీరుద్దీన్, పంచాయతీరాజ్ శాఖ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కొణిజెర్ల తహసిల్దార్ కార్యాలయ సబార్డినేట్ రామచందర్, డి.ఆర్.డి.ఓ. లోని ఏ.పి.ఓ పద్మ పదవీ విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పదవీ విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని అన్నారు. మనకు గుర్తింపు ఉద్యోగం నుంచి లభిస్తుందని అన్నారు. 30 నుంచి 40 సంవత్సరాల పాటు ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు. వివిధ రంగాలలో దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

పదవి విరమణ పొందిన సిబ్బంది వారి అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన వారినీ ఘనంగా సన్మానించారు.

విధుల పట్ల నిబద్ధతతో బి. నర్సయ్య వ్యవహరించారు.... జిల్లా పౌరసంబంధాల అధికారి గౌస్

కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పదవీ విరమణ సన్మానం పొందిన అనంతరం జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో సిబ్బంది సమక్షంలో పదవీ విరమణ పొందిన డ్రైవర్ బి. నర్సయ్యను జిల్లా పౌరసంబంధాల అధికారి గౌస్, సిబ్బంది ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారి మాట్లాడుతూ ఈ కార్యాలయ డ్రైవర్ బి. నర్సయ్య 1990 అక్టోబర్ 6న ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన నాటి నుండి నేటి వరకు అందరి మన్ననలు పొందుతూ, తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించారని, వారు అందించిన సేవలతో జిల్లాలో సమాచార సేకరణ, మంత్రుల పర్యటన, జిల్లా కలెక్టర్, విఐపిల పర్యటనను విజయవంతంగా నిర్వహించామని అన్నారు.

పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమీక్ష**

**సి కె న్యూస్ ప్రతినిధి:**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగేలా ప్రతి విభాగం తమకు కేటాయించిన విధులను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి శాఖ నుంచి ప్రశంసాపత్రాల పంపిణీ కోసం నిర్దిష్టమైన సంఖ్యలో మాత్రమే దరఖాస్తులు రావాలని కలెక్టర్ సూచించారు. ప్రశంసా పత్రాలు నిజంగా పనిచేసే సిబ్బందికి దక్కేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పెరేడ్ గ్రౌండ్లో వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై అన్ని శాఖల నుంచి బ్రీఫ్ నోట్స్ తెప్పించుకొని ముఖ్య అతిథి సందేశం తయారు చేయాలని జిల్లా పౌర సంబంధాల అధికారినీ ఆదేశించారు.

జాతీయ పతాకావిష్కరణ, గౌరవ వందనం, పెరేడ్ వంటి కార్యక్రమాలకు అవసరమైన ఏర్పాట్లను పోలీస్ శాఖ అధికారులు చేయాలని అన్నారు. విధుల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు పంపిణీ కోసం ప్రతిపాదనలు ఆగస్టు 12 నాటికి అందించాలని అన్నారు.

జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో స్టాల్స్ వినూత్నంగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాం లను హైలైట్ చేసే విధంగా స్టాల్స్ ఉండాలని అన్నారు. ఆర్డీవో, ఆర్ అండ్ బీ, మున్సిపల్ శాఖ అధికారులు సమన్వయంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు.

25 నుంచి 30 నిమిషాల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు ఉండేలా ప్లాన్ చేయాలని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆహ్వాన పత్రికలను ప్రోటోకాల్ ప్రకారం తయారు చేసి పంపాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల వారికి, కుటుంబాలకు తప్పనిసరిగా ఆహ్వాన పత్రాలు పంపాలని అదనపు కలెక్టర్ డి.ఆర్.ఓ. కు తెలిపారు.



ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరిష్కారం....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఈ-ఆఫీస్ ద్వారా ఫైల్ మూమెంట్ జరగాలి
- జిల్లా రివ్యూ కమిటీ సమావేశాలకు నోట్స్ క్లుప్తంగా అందించాలి
- ప్రజావాణిలో అర్జీలు స్వీకరణ అనంతరం అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**సి కె న్యూస్ ప్రతినిధి:**ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ఖమ్మం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు దొండపాటి రమేష్, టి. వెంకటేశ్వర్లు కొణిజర్ల మండలంతో పాటు వివిధ మండల గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల షెడ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం మంజూరు చేసిందని, అట్టి పశువుల షెడ్లకు బిల్లులు చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

వేంసూరు మండలం కల్లూరు గూడెం గ్రామ ప్రజలు తమ గ్రామంలోని ప్రజలకు పంచాయతీ కార్యదర్శి అందుబాటులో ఉండటం లేదని, తమ గ్రామంలో ఉన్న అనేక సమస్యలకు పరిష్కారం చూపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.

వైరా మున్సిపాలిటీ 18వ వార్డుకు చెందిన రజియాబీ తమకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ కొణిజర్లకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

కొణిజెర్ల గ్రామానికి చెందిన సుంకర నరసింహారావు సర్వే నెంబర్ 271 లో అనుమతి లేకుండా వెంచర్ వేశారని, ఆ వెంచర్ వేయక ముందు అక్కడ నాగార్జున సాగర్ ప్రాజెక్టు మైనర్ పంట కాలువ ఉందని, అట్టి కాల్వను ఆక్రమించి వేసిన అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కొణిజర్లకు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

వైరా మండలం గోవిందా పురం గ్రామానికి చెందిన చల్లా వెంకట రమణ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పి.డీ. హౌసింగ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామానికి చెందిన ఎం.మనోజ్ కుమార్ తను బి ఫార్మసీ పూర్తి చేసుకున్నానని, ఖమ్మం జిల్లాలోని ఏ ప్రాంతంలోనైనా ప్రభుత్వ ఆసుపత్రి నందు ఔట్ సోర్సింగ్ లేదా కాంట్రాక్ట్ పద్ధతిలో ఉపాధి కల్పించి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ప్రజావాణి అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మంత్రుల పర్యటనకు జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. మంత్రుల పర్యటన సమయంలో సంబంధిత కార్యక్రమాల జిల్లా అధికారులు తమ వెంట శాఖకు సంబంధించిన నోట్స్ తో రావాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లాలో ఈ-ఆఫీస్ ద్వారా ఆన్ లైన్ లో ఫైల్ మూమెంట్ జరగాలని కలెక్టర్ తెలిపారు. 48 గంటలలో పరిష్కరించి తిరిగి పంపనున్నట్లు, తన దగ్గర ఫైల్స్ పెండింగ్ ఉండవని అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో తప్ప సాధారణ ఫైల్స్ మొత్తం ఈ-ఆఫీస్ లో ఉండాలని అన్నారు. ప్రతి బుధవారం సాయంత్రం 4.00 గంటలకు ఏదైనా ఫైల్స్ పై డిస్కషన్ ఉంటే వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

జిల్లా కలెక్టర్ నిర్వహించే ప్రతి సమావేశానికి సంబంధించి మినట్స్ కాపీలను 24 గంటల్లో అందించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా రివ్యూ కమిటీ సమావేశాలకు అందించే నోట్స్ బ్రీఫ్ గా ఉండాలని, అనవసరమైన సమాచారం ఇవ్వవద్దని అన్నారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భీమా సొమ్ము 10 లక్షల రూపాయల చెక్కు నామినికు అందజేత... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- 2087 మల్టీ పర్పస్ వర్కర్లకు పోస్టల్ గ్రూపు ప్రమాద బీమా కల్పన




**సి కె న్యూస్ ప్రతినిధి:**ప్రమాదవశాత్తు మరణించిన మల్టీ పర్పస్ వర్కర్ కు సంబంధించిన భీమా సొమ్ము 10 లక్షల రూపాయల చెక్కును నామినికు అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.

జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో మల్టీపర్పస్ వర్కర్ వీరస్వామి నామినికు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పది లక్షల రూపాయల భీమా చెక్కు అందించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో మల్టీ పర్పస్ వర్కర్లు గా పని చేస్తున్న 2087 మంది కార్మికులకు పోస్టల్ శాఖ ద్వారా ప్రమాద భీమా చేయించడం జరిగిందని, ఏప్రిల్ నెలలో ప్రమాదవశాత్తు మరణించిన మల్టీపర్పస్ వర్కర్ వీరస్వామి నామినీ జి. జమలమ్మకు నేడు ప్రమాద భీమా సొమ్ము 10 లక్షల రూపాయలు అందిస్తున్నామని అన్నారు. మల్టీ పర్పస్ వర్కర్లకు ప్రమాద భీమా రెన్యువల్ సకాలంలో జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ దీక్ష రైనా, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇదీ రహదారా లేక నరకముకు దారా?

- అధ్వానంగా మారిన కొత్తపేట నుండి మహేశ్వరం రోడ్డు
- పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం
- ప్రభుత్వాలు మారిన ప్రజల రాతమారని వైనం
- భారతీయ జనతా పార్టీ కేశంపేట మండల మాజీ అధ్యక్షుల రొల్లు రఘురాం గౌడ్



**సి కే న్యూస్ షాద్ నగర్:ఆగస్టు 4:**ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ఒకపక్క ఫార్మసిటీ ఒకపక్క ట్రిబుల్ ఆర్ పక్కన ఉన్నటువంటి కందుకూరు కేశంపేట మండలాలకు అనుసంధానంగా ఉండి వయా మహేశ్వరం నుండి హైదరాబాద్ వెళ్లే రోడ్డు కావడంతో ఎక్కువ సంఖ్యలో వాహనదారులు ప్రయాణించే రోడ్డు అద్వాన్న స్థితిలో ఉంది. కందుకూరు మండల పరిధి వరకు డబల్ రోడ్డు పూర్తిగా కంప్లీట్ అయ్యింది . అక్కడినుంచి కేశంపేట్ మండల పరిధి రోడ్డు పెద్ద పెద్ద గుంతలతో వాహనదారులకు నరకంగా మారిన పరిస్థితి. షాద్ నగర్ నియోజక వర్గ నాయకులు ఈ రోడ్ విషయంలో ప్రత్యేక శ్రద్ధతో పూర్తి చేయాలని భారతీయ జనతా పార్టీ కేశంపేట మండల శాఖఅధ్వానంగా మారిన కేశంపేట కోనాయపల్లి రోడ్డు.

పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం

ప్రభుత్వాలు మారిన ప్రజల రాతమారని వైనం.

ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ఒకపక్క ఫార్మసిటీ ఒకపక్క ట్రిబుల్ ఆర్ పక్కన ఉన్నటువంటి కందుకూరు కేశంపేట మండలాలకు అనుసంధానంగా ఉండి వయా మహేశ్వరం నుండి హైదరాబాద్ వెళ్లే రోడ్డు కావడంతో ఎక్కువ సంఖ్యలో వాహనదారులు ప్రయాణించే రోడ్డు అద్వాన్న స్థితిలో ఉంది. కందుకూరు మండల పరిధి వరకు డబల్ రోడ్డు పూర్తిగా కంప్లీట్ అయ్యింది . అక్కడినుంచి కేశంపేట్ మండల పరిధి రోడ్డు పెద్ద పెద్ద గుంతలతో వాహనదారులకు నరకంగా మారిన పరిస్థితి. షాద్ నగర్ నియోజక వర్గ నాయకులు ఈ రోడ్ విషయంలో ప్రత్యేక శ్రద్ధతో పూర్తి చేయాలని భారతీయ జనతా పార్టీ కేశంపేట మండల మాజీ అధ్యక్షుల రొల్లు రఘురాం గౌడ్

డిమాండ్ చేస్తునారు

## ఎప్పటికీ పూర్తవుతుంది రైల్వే బ్రిడ్జి

- ఇంకెంతకాలం ఈ నరకయాతన...?
- చటాన్ పల్లి గుంతల రోడ్డుతో తప్పని తిప్పలు
- తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆందోళన వ్యక్తం చేస్తున్న స్థానికులు



**సి కే న్యూస్ షాద్ నగర్:ఆగస్టు 4:**షాద్ నగర్ రైల్వే బ్రిడ్జి ఎప్పటికీ పూర్తవుతుంది ఎంత కాలం మాకు ఈ నరకయాతన అంటున్న ప్రజలు. ప్రతిరోజు అనేక రైలు రాకపోకల కారణంగా చట్టంపల్లి రైల్వే గేట్ దగ్గర గేటు పడ్డ ప్రతిసారి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అలాగే చటాన్ పల్లి నుంచి రిజిస్టర్ ఆఫీసు వరకు సాగిన ప్రధాన రహదారి గుంతలతో నిండిపోయి ప్రజలకు నరకయాతనను మిగిలిస్తోంది. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు కొనసాగుతున్న ఈ మార్గం ఇప్పుడిక తీవ్ర ప్రమాదాలకు దారితీసే స్థితికి చేరుకుంది. ఈ రోడ్డులో చోటుచేసుకుంటున్న ప్రతీ గుంత ప్రయాణికుల నష్టం కలిగించేలా మారుతున్నాయి.వర్షాలు పడిన ప్రతీసారీ ఈ రహదారి మరింత ప్రమాదకరంగా మారుతుండటం, ప్రజలు నీటి లోతుల్లో వాహనాలతో కిందపడిపోతూ గాయాలపాలవుతున్న సంఘటనలు నిత్యం చోటుచేసుకుంటున్నాయి. ఈ పరిస్థితులపై పలుమార్లు స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి స్పందన లేకపోవడం బాధాకరమని వాపోతున్నారు.ఇది నగరానికి ద్వారంగా నిలిచే ప్రధాన రహదారి. అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రజల ఇబ్బందులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. తాత్కాలికంగా అయినా మరమ్మతులు చేపట్టి వాహనదారులకు ఉపశమనం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించాలని, ఈ సమస్యను ప్రత్యేక చొరవ చూపి తక్షణమే ఈ రహదారి మరమ్మతులు చేపట్టాలి. ఇది సాధారణ అభివృద్ధి కాదు, ప్రజల ప్రాణాలతో కూడిన బాధ్యతగా గుర్తించి, ప్రజల సమస్యల పట్ల చలనం కనబరచాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదింటి సొంతకల నెరవేరుతుంది

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి



**గీసుగొండ మండలం సీకే న్యూస్:** ప్రభుత్వం సూచించిన నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

కొమ్మల,విశ్వనాధపురం, మరియాపురం,శాయంపేట గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి

సోమవారం గీసుగొండ మండలం కొమ్మల,విశ్వనాధపురం, మరియాపురం,శాయంపేట గ్రామాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల తీరును అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టేలా అన్ని విధాలుగా అధికారులు సహకరించాలన్నారు.ఇంటి నిర్మాణం, పనులలో నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అత్యధిక ధరలకు ఇసుక సరఫరా చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకుంటే అదనంగా ఆ గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు.ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అర్హులైన ప్రతి పేదవారికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా మంజూరు చేస్తామని అన్నారు.ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి దశలవారీగా బిల్లులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇస్తుందన్నారు.ప్రభుత్వం సూచించిన నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదింటి వాడి సొంత కల నెరవేరుతుందని,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు.

## సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలంలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

**సి కె న్యూస్ ప్రతినిధి:**మట్టా కుటుంబంతోనే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని బలంగా విశ్వసిస్తున్న కల్లూరు మండల ప్రజలు దానికి నిదర్శనమే బిఆర్ఎస్ కి బాయ్ చెప్పి కాంగ్రెస్ కి జై కొట్టారు

కల్లూరు మండలం చెన్నూరు మరియు రావికంపాడు పంచాయతీలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ వార్డ్ నెంబర్లు,రెండు గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కల్లూరు మండల మరియు చెన్నూరు నాయకులు కె వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 50 కుటుంబాలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవటం జరిగింది.

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలో మరియు చెన్నూరు గ్రామంలో జరుగుతున్నటువంటి అభివృద్ధిని చూసి 50 కుటుంబాలు నేడు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

ముఖ్యంగా కల్లూరు మండలంలోని చెన్నూరు రావికంపాడు గ్రామాలలో గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి నేడు ఎమ్మెల్యే రాగమయి దయానంద్ గారు చేస్తున్నారని అది ఇందిరమ్మ ఇల్లు కావచ్చు , సీసీ రోడ్స్ కావచ్చు, నియోజకవర్గానికి వచ్చినటువంటి 200 కోట్ల పైచిలుకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ కావచ్చు ఇలా పలురకాలుగా చెన్నూరు రావికంపాడు గ్రామాలకి అభివృద్ధి చేస్తున్న తేరే ఈరోజు మేము తీసుకున్న నిర్ణయం అని వారు తెలియజేయడం జరిగింది.

ఒక్క అభివృద్ధి మాత్రమే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని



ఇందిరమ్మ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం గత చరిత్రలో ఏ పార్టీ చేయలేదని, నిజమైన పేదవాడికి నేడు ఇందిరమ్మ ప్రభుత్వం లో లబ్ధి చేకూరుతుందని ప్రతి పేదవాడు కూడా తలెత్తుకొని బతికే పరిస్థితి కేవలం ఇందిరమ్మ ప్రభుత్వంలో సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి గారి నాయకత్వంలో సాధ్యపడిందని వారి భావన వ్యక్తపరిచారు.

కులాలకి మతాలకి పార్టీలకి అతీతంగా ప్రజలకు సేవ చేస్తున్న మట్టా దంపతుల నాయకత్వంలో పనిచేసే అవకాశం మాకు లభించడం ఎంతో అదృష్టమని బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వచ్చిన నాయకులు వారి ఆనందాన్ని వ్యక్త పరచడం జరిగింది.

రాబోయే రోజుల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి చెన్నూరు రావికంపాడు గ్రామాలలో మట్టా దంపతుల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని బలపరచి గెలిపించడమే మా లక్ష్యం అని గ్రామ నాయకులు తెలియజేశారు.

## తల్లాడ మండలం లో పలు కుటుంబాలను పరామర్శించిన...






### సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

**తల్లాడ ఆగష్టు 5 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

అన్నారుగూడెం గ్రామ మాజీ సర్పంచ్ మారెళ్ల మల్లికార్జున రావు అనారోగ్యం కారణం గా కలుసుకొని, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అన్నారుగూడెం గ్రామం లో కి "శే"లు రమణ రాఘవయ్య దశ దీన కర్మ కార్యక్రమం లో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు..

అన్నారుగూడెం గ్రామం లో ఇటీవల మరణించిన కి" శే "లు శెట్టి లక్ష్మి నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసారు....

రామచంద్రపురం గ్రామం లోకి"శే"లు కందుల శ్రీదేవి దశ దీన కర్మ కార్యక్రమం లో పాల్గొని, వారి



కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఈ కార్యక్రమం లో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మల్లారం, రామచంద్రపురం, తల్లాడ మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, %చీూఖ×% నాయకులు పాల్గొన్నారు..








# క్రికెట్ పోటీలకు సర్వం సిద్ధం

- రాజీవ్ గాంధీ మెమోరియల్ క్రికెట్ రోలింగ్ ట్రోఫీ స్కూల్ లెవల్ టోర్నమెంట్..
- పోటీలలో పాల్గొననున్న 30 బాలుర టీంలు..
- అట్టహాసంగా ప్రారంభంకానున్న అండర్ 12ఖమ్మం, అండర్ 14 కొత్తగూడెం, అండర్ 16 కల్లూరులో క్రికెట్ పోటీలు..
- సీనియర్ క్రికెట్ కోచ్ మహమ్మద్ మతీన్ నేతృత్వంలో...ప్రవేట్ పాఠశాల యాజమాన్యాల సహకారంతో...

**లిమహమ్మద్ మతీన్ సారధ్యంలో... రంజీ ప్లేయర్స్ ను 1992 నుంచి 2003 వరకు ఎన్ వెంకటపతి రాజు, లి లిఅజహరుద్దీన్, నోయల్ డేవిడ్, శివలాల్ యాదవ్, మిథాలీ రాజ్ లను తెలంగాణ రాష్ట్రం.. ఖమ్మం గడ్డపై...ఆడించిన ఘనత కోచ్ మహమ్మద్ మతీన్ దే..**




**సి కె న్యూస్ ప్రతినిధి**1992 నుంచే ఆనాటి అంతర్జాతీయ స్థాయి క్రికెట్ రంజీ క్రీడాకారులు అజహరుద్దీన్ వెంకటపతి రాజు, శివలాల్ యాదవ్, మిథాలీ రాజ్ ల తో ఆడించిన సీనియర్ కోచ్ మహమ్మద్ మతిన్ సారధ్యంలో.. రాజీవ్ గాంధీ మెమోరియల్ టోర్నమెంట్ రోలింగ్ ట్రోఫీ ఈనెల ఐదో తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో స్కూల్ లెవల్ బాలుర అండర్ 12, 14, 16 విభాగాల క్రికెట్ క్రీడా పోటీలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి. ఆనాడు ఖమ్మం రాజీవ్ గాంధీ ట్రోఫీ బహుమతుల ప్రధానోత్సవంలో బీసీసీఐ వైస్ చైర్మెన్ రంగారెడ్డినీ ఆహ్వానించిన ఘనత ఖమ్మ%శీ%కే దక్కింది. ఖమ్మం లోని ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో క్రికెట్ క్రీడా మైదానం టోర్నమె%శీ%ట్ కోసం సోమవారం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది.. సీనియర్ కోచ్ మహమ్మద్ మతీన్ నేతృత్వంలో... డోజర్... రోలర్ లతో క్రీడా మైదానంను చదును చేసి... క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. రాజీవ్ గాంధీ మెమోరియల్ రోలింగ్ ట్రోఫీ టోర్నమెంట్ నిర్వహణలో భాగంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సహాయ సహకారాలతో బాలుర క్రికెట్ క్రీడా స్ఫూర్తి కి శ్రీకారం చుట్టినట్లయింది.

ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు, టీవీ అప్పారావు కరస్పాండెంట్ గీతాంజలి స్కూల్, పి శ్రీకాంత్ డైరెక్టర్ విస్ఫీల్డ్ స్కూల్, జి పుల్లారావు డైరెక్టర్ విస్ఫీల్డ్ స్కూల్, పి సూరిబాబు కరస్పాండెంట్ నలంద స్కూల్, ఎండి జావీద్ కరస్పాండెంట్ మిలీనియం స్కూల్, చక్రధర్ కరస్పాండెంట్ డాక్టర్ చక్రి స్కూల్, ఎం.డి జాఫర్ మతిన్ కరస్పాండెంట్ ఆక్స్ఫర్డ్ స్కూల్, కన్వీనర్ మహమ్మద్ ల సంపూర్ణ సహకారంతో క్రీడ పోటీలు అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి.. ఈ సందర్భంగా క్రికెట్ కోచ్ మహమ్మద్ మాట్లాడుతూ 92లోనే ఇండియా తరఫునుంచి రాజకీయంతో వహిస్తున్న క్రీడాకారులను ఖమ్మం గడ్డపై ఆడించిన ఘనత తనకే దక్కిందని ఆనాడు రంజీ ప్లేయర్స్ తో ఖమ్మం గడ్డ పై గల పెవిలియన్ గ్రౌండ్, సర్దార్ పటేల్ స్టేడియంలు క్రికెట్ క్రీడలతో కళకళలాడాయని, అంతటి ఖ్యాతి కలిగిన ఖమ్మం జిల్లాకు రాజీవ్ గాంధీ మెమోరియల్ టోర్నమెంట్ పేరిట క్రికెట్ క్రీడాను కొనసాగించడం మాటల్లో చెప్పలేదన్నారు.. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ముందుకు రావడంతో టోర్నమెంట్ నిర్వహణ సజావుగా సాగేందుకు మార్గం ఏర్పడిందని పేర్కొన్నారు.. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న బాలుర క్రికెట్ క్రీడాకారులలో దాగిఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసి, క్రికెట్ క్రీడా స్ఫూర్తిని నింపడమే తమ టోర్నమెంట్ లక్ష్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు..



